https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 331 | కర్నూలు | సోమవారం, 15 ఏప్రిల్ 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 11 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

## 17న శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం



తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 17న శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా ఆస్థానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం శ్రీరాములవారు హనుమంత వాహనంపై మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షిస్తారు. అదేవిధంగా, శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 18న శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమం వైభవోపేతంగా జరుగనున్నది. శ్రీరామనవమి సందర్భంగా బుధవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ జరుగనున్నది. ఆ తర్వాత రాత్రి 9 నుంచి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంత శ్రీరామనవమి ఆస్థానాన్ని వేడుకగా నిర్వహిస్తారు. ఈ కారణంగా సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. 18న రాత్రి 8 నుంచి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

# విశాఖపట్నంలో చంద్రబాబు పర్యటన


- గాజువాకలో చంద్రబాబు ప్రజాగళం సభ
- వాహనం వెనుక నుంచి చంద్రబాబుపైకి రాయి విసిరిన ఆగంతుకుడు
- రాయి విసిరిన వ్యక్తి కోసం పోలీసుల గాలింపు



టీడీపీ అధినేత చంద్రబాబు గాజువాక ప్రజాగళం సభలో ప్రసంగిస్తుండగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి ప్రజాగళం వాహనం వెనుక వైపు నుంచి చంద్రబాబుపైకి రాయి విసిరి పారిపోయాడు. రాయి విసిరిన ఆగంతుకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దీనిపై చంద్రబాబు స్పందించారు. నిన్న సీఎం జగన్ పై చీకట్లో గులకరాయి పడిందని, ఇవాళ తనపై కరెంటు ఉన్నప్పుడే రాయి పడిందని అన్నారు. గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ రాళ్లు వేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. విజయవాడలో జరిగిన డ్రామా గురించి కూడా తేలుస్తా అని హెచ్చరించారు. ఇవాళ తెనాలిలో పవన్ కల్యాణ్ పై కూడా చేతకాని పిరికిపందలు రాళ్లు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలప్పుడు నాపై కూడా రాళ్లు వేశారు అని చంద్రబాబు వెల్లడించారు. "నిన్న జగన్ సభ సమయంలో కరెంట్ పోయింది... సీఎం సభలో కరెంట్ పోతే ఎవరు బాధ్యత వహించాలి? జగన్ ఒకప్పుడు కోడికత్తి డ్రామా ఆడారు. బాబాయ్ హత్యను నాపైకి నెట్టాలని ప్రయత్నించారు" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. కాగా, రాయి పడడంతో చంద్రబాబు ప్రసంగం ఆపారు. వాళ్లు దొరికితే తరిమి తరిమి కొడతారు అంటూ హెచ్చరించారు. పోలీసులు ప్రజాగళం వాహనం వెనుక వైపునకు వెళ్లి వెదుకుతుండగా, దొరికాడా లేదా అని చంద్రబాబు అడిగారు. క్లేమోర్ మైన్స్ కే భయపడలేదు... ఈ రాళ్లకు భయపడతానా? అని వ్యాఖ్యానించారు.

# కెనడాలో భారతీయ విద్యార్థి కాల్చివేత

ఇటీవల కాలంలో విదేశాల్లో భారతీయ విద్యార్థులు హత్యకు గురవుతున్న సంఘటనలు ఎక్కువగా నమోదవుతున్నాయి. తాజాగా కెనడాలో చిరాగ్ ఆంటిల్ అనే భారతీయ విద్యార్థి తుపాకీ గుళ్లకు బలయ్యాడు. తన కారులోనే శవమై కనిపించాడు. కెనడాలోని దక్షిణ వాంకోవర్ లో ఏప్రిల్ 12న ఈ దారుణం జరిగింది. చిరాగ్ ఆంటిల్ వయసు 24 ఏళ్లు. రాత్రి 11 గంటల సమయంలో తమకు తుపాకీ కాల్పుల శబ్దం వినిపించిందని ఇరుగుపొరుగు వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి చూడగా ఆడి కారులో రక్తపు గాయాలతో మృతదేహం కనిపించింది. అతడిని భారతీయ విద్యార్థి చిరాగ్ ఆంటిల్ గా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న స్థానిక పోలీసులు దర్యాప్తు ఆరంభించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవరినీ అరెస్ట్ చేయలేదని పోలీసులు తెలిపారు. చిరాగ్ ఆంటిల్ కెనడాలో హత్యకు గురయ్యాడన్న సమాచారంతో హర్యానాలోని అతడి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఘటన జరిగిన రోజు కూడా తాము చిరాగ్ తో మాట్లాడామని అతడి సోదరుడు రోనిత్ వెల్లడించారు. ఫోన్ లో ఎంతో ఉత్సాహంగా మాట్లాడాడని, కానీ ఇలా జరుగుతుందని అనుకోలేదని తెలిపారు. చిరాగ్ కు ఎవరితోనూ గొడవలు లేవని స్పష్టం చేశారు. కాగా, కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వరుణ్ చౌదరి దీనిపై స్పందిస్తూ, చిరాగ్ ఆంటిల్ మృతదేహాన్ని భారత్ కు తీసుకువచ్చేందుకు భారత కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు, చిరాగ్ మృతదేహాన్ని భారత్ తరలించేందుకు గో ఫండ్ మీ క్రౌడ్ ఫండింగ్ ప్లాట్ ఫామ్ ద్వారా నిధుల సేకరణ జరుగుతోందని కెనడా మీడియా వెల్లడించింది.



## చిన్నప్పుడు శివశివానీ స్కూల్లో పరీక్ష పేపర్లు కొట్టేసిన వ్యక్తి జగన్: పవన్ కల్యాణ్



తెనాలి అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ లకు మద్దతుగా జనసేనాని పవన్ కల్యాణ్ తెనాలిలో వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సభలో ఆయన సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. ప్రజల పాస్ పుస్తకాలపై, పొలాల్లో హద్దు రాళ్లపై కూడా చెదరని చిరునవ్వుతో జగన్ ఫొటోలు కనిపిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రం తన సొత్తు అనుకుంటున్నాడు... జగన్.. నువ్వు కిందపడే రోజు దగ్గర్లోనే ఉంది అంటూ హెచ్చరించారు. జగన్ కు అహంకారం తలకెక్కిందని, అందరం ఆయనకు బానిసలం అనుకుంటున్నాడని మండిపడ్డారు. ఈజిప్టులో హొస్నీ ముబారక్ అనే నేత 30 ఏళ్లుగా నిరంకుశంగా వ్యవహరించాడని, ఓ ట్రైలర్ తిరుగుబాటు మిగతా ప్రజలను చైతన్యవంతులను చేసి హొస్నీ ముబారక్ అంతు చూసిందని వివరించారు. శ్రీలంకలో కూడా ప్రజాగ్రహం పెల్లుబుకిందని, ప్రజలు దేశాధ్యక్షుడి భవనంలోకి వెళ్లి స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టారని... రేపు తాడేపల్లి ప్యాలెస్ లో కూడా ఇలాగే ప్రజలు వచ్చి కూర్చుంటారని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారిని మద్యం షాపుల వద్ద కాపలా పెట్టించాడని, సమస్యల పరిష్కారం గురించి అడిగిన అంగన్వాడీలను కొట్టించాడని ఆరోపించారు. చిన్నప్పుడు శివశివానీ స్కూల్లో పరీక్ష పేపర్లు కొట్టేసిన వ్యక్తి జగన్ అని ఎద్దేవా చేశారు.

# మాల్దీవుల్లో కొనసాగుతున్న భారత దళాల ఉపసంహారణ

గత కొంతకాలంగా మాల్దీవులు, భారత్ మధ్య సంబంధాలు ఏమంత సజావుగా లేవు. గత నవంబరులో మాల్దీవుల అధ్యక్షుడిగా మహ్మద్ ముయిజ్జు బాధ్యతలు చేపట్టాక... మాల్దీవుల ప్రభుత్వం భారత వ్యతిరేక గళం వినిపించడం మొదలుపెట్టింది. సుహృద్భావ చర్యల కింద మాల్దీవుల్లో గత కొన్నాళ్లుగా భారత సైన్యం కార్యకలాపాలు నిర్వహిస్తోంది. మాల్దీవులకు బహుమతిగా ఇచ్చిన హెలికాప్టర్లను భారత సైన్యమే నిర్వహిస్తోంది. అయితే, మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మహ్మద్ ముయిజ్జు భారత సైన్యం తమ దేశానికి వదలి వెళ్లిపోవాలంటూ డెడ్ లైన్ (మార్చి 15) విధించారు. ఈ నేపథ్యంలో, భారత్... మాల్దీవుల గడ్డపై ఉన్న తన సైన్యాన్ని దశలవారీగా ఉపసంహరిస్తోంది. ఇప్పటికే ఒక విడత భారత సైనికుల బృందం మాల్దీవుల నుంచి వచ్చేసింది. ఏప్రిల్ 9న రెండో విడతలో మరికొందరు భారత సైనికులు వెనక్కి వచ్చేశారు. వీరిలో హెలికాప్టర్ నిర్వహణ సిబ్బంది ఉన్నారని మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు వెల్లడించారు. ఇక ఒక బృందం మాత్రమే మాల్దీవుల్లో మిగిలుందని, ఆ బృందం కూడా మే 10వ తేదీ లోపు వెళ్లిపోతుందని వివరించారు. ఓ కార్యక్రమంలో ముయిజ్జు మాట్లాడుతూ, మాల్దీవుల మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం మహ్మద్ సోలి పదవిలో ఉన్నప్పుడు ఓ విదేశీ రాయబారి ఆదేశాలకు లోబడి పాలన సాగించాడని విమర్శించారు. భారత్ ను ఉద్దేశించే ముయిజ్జు ఈ వ్యాఖ్యలు చేసినట్టుగా తెలుస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మాల్దీవులు ఇటీవల కాలంలో చైనాకు దగ్గరవుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. చైనా అండ చూసుకునే మాల్దీవులు సార్వభౌమత్వం పేరిట భారత్ ను ధిక్కరిస్తోందని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు. ఇటీవల లక్షద్వీప్ రగడతో మాల్దీవుల నేతల వైఖరి బట్టబయలైంది.



# సీఎం జగన్‌పై రాళ్ల దాడి అమానుషం





**వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై రాళ్ల దాడి పిరికి పంద చర్య అని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆదివారం పెద్దకడబూరు మండలంలోని నౌలేకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సుకు రాష్ట్రంలో ఏ ప్రాంతంకు వెళ్లినా ప్రజల నుంచి విశేష స్పందన రాకపోవడంతో ఓర్చుకోలేని దుండగులు జగన్ పై రాళ్ల దాడి చేశారని, ఈ దాడి అప్రజాస్వామికమని మండిపడ్డారు. దాడికి పాల్పడిన నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇదిలావుండగా జగన్ పై జరిగిన దాడిని ఖండించాల్సిన ప్రతిపక్షాలు ఇది సీఎం జగన్ వేసిన ప్లాన్ ఒక భాగమని మాట్లాడడం నీచమైన చర్య అని విమర్శించారు. దీనిని బట్టి చూస్తే జగన్ పై దాడి చంద్రబాబు కుట్రేనని అభివర్ణించారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు పన్నినా మళ్లీ ముఖ్యమంత్రి కాలేడని అన్నారు. దాడిపై ఇప్పటికే పోలీసు బలగాలు నిందితుడిని గుర్తించే పనిలో ఉన్నారని, జగన్ పై దాడికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, అందుకు కుట్రలో భాగస్వాములను కూడా కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజానీకం జగన్ వెంట ఉన్నప్పుడు సానుభూతి కోసం తనపై తానే దాడి చేయించుకొనే దుస్థితి జగన్ కు పట్టలేదని, అసెంబ్లీలో ఎవరో ఏదో మాట్లాడాలని సానుభూతి కోసం బోరున ఏడ్చిన సంస్కృతి చంద్రబాబుకే దక్కిందని గుర్తు చేశారు.

**ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

నౌలేకల్ గ్రామంలో సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ స్వగృహం నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వైసీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్, వైసీపీ నాయకులు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, రఘురామ్ రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, జాము మూకయ్య, నరవ రాజశేఖర్ రెడ్డి, విజేయేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, హనుమప్ప, శరణప్ప, బసవరాజు, హనుమంతు, వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్

● **జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, ఏప్రిల్, 14(శ్రీచక్ర):**

నవభారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. ఆదివారం భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 133వ జయంతిని పురస్కరించుకొని కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపార మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు.. నిదర్శనం అన్నారు. ఆయన మేధా నిరతికి.. రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. దేశంలో నేడు అన్ని వ్యవస్థలు క్రమ పద్ధతిలో నడుస్తున్నాయంటే దానికి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. భారతదేశాన్ని ప్రపంచానికి చాటిన అతి కొద్దిమందిలో అంబేద్కర్ ఒకరని తెలిపారు. ఐక్యరాజ్యసమితితో పాటు 132 దేశాల్లో అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవచ్చని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భారతీయతను చాటాలని కోరారు. భారత ప్రజలను ఛాందసవాదులుగా, బానిసలుగా బతకవద్దని అందుకు చదువు ద్వారానే జ్ఞానం లభిస్తుందని, తద్వారా హక్కులు సాధించుకోవచ్చని ఆయన బలంగా నమ్మారన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడి రంగలక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 17వ తేది లోపు మరమ్మత్తు పనులను పూర్తి చేయండి

● **జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు, ఏప్రిల్, 14(శ్రీచక్ర):**

ఈ నెల 17వ తేదిలోపు రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో చేయాల్సిన మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలోని గదులకు, మీటింగ్ హాల్ లో జరుగుతున్న మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ఎన్నికల పరిశీలకులు రానున్నారని, అందుకుగాను ఈ నెల 17వ తేదిలోపు జరుగుతున్న మరమ్మత్తు పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. వీరి కోసం 2 విఐపి రూమ్లు, 4 గదులు సిద్ధం చేయాలని వాటిలో లైటింగ్ పెంచాలని, కిటికీలకు దోమలు రాకుండా మేస్ తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా పరిసరాల్లో ఎటువంటి చెత్త చెదారం ఉండకుండా వాటిని తొలగించి చిప్స్ ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అంతేకాకుండా మిగితా గదులకు సంబంధించిన వాటిని మరమ్మత్తు చెయ్యడానికి అంచనా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఎన్నికల పరిశీలకులకు అవసరమైన భోజన సదుపాయం ఏర్పాటు చేయడానికి గాను పర్యాటక శాఖ నుండి కుక్స్ (వంట మనుషులను) గుర్తించాలని జిల్లా కలెక్టర్ డిఆర్ఓను అదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ నాగరాజు, ఈఈ సురేష్, డిఈ రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సేవలను చరిత్ర మర్చిపోదు : ఎం. శ్రీహర్ష



**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను చరిత్ర మర్చిపోదని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం. శ్రీహర్ష అన్నారు. ఆదివారం కర్నూలు ప్రగతి సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రీహర్ష మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ కమిటీ చైర్మన్ హెూదాలో అనగారిన వర్గాలకు సమాన హక్కులకై రిజర్వేషన్లు అమలుకు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అంటరా నితనం, అణగారిన ప్రజల సామాజిక ఆర్థిక వెనుకబాటుతనాన్ని నిర్మూలిం చేందుకు అంబేద్కర్ అహర్నిశలు కృషి చేశారని అన్నారు. అలాగే దేశ స్వాతంత్ర్యం తరువాత దేశ మొదటి న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ విశిష్ట సేవలు అందించారని ఆయన పేర్కొన్నారు. నేటి యువతకు అంబేద్కర్ ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కె.పి.ఎస్. ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి

● **సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ**



**కర్నూలు స్పోర్ట్స్ , ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలంటే చిన్నతనం నుంచే వారు క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ మంచి పోషక విలువలు ఉన్న ఆహారం తినడం వల్ల ప్రమాదకర జబ్బులకు దూరంగా ఉండవచ్చు అని చెప్పారు. విద్యార్థులను చిన్నతనం నుంచి క్రీడల్లో ప్రోత్సహించడం వల్ల వారిలో క్రమశిక్షణ, అంకితభావం పెంపొంది దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల దేహదారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తద్వారా విద్యార్థులు చదువులో కూడా రానిస్తారని వివరించారు. అలాగే ఈ వేసవి కాలంలో పరిశుభ్రమైన మంచి నీటిని మాత్రమే తీసుకోవాలని, కలుషితమైన నీటిని తీసుకోవడం వల్ల పసిరికలు, విరేచనాలు, గ్యాస్ట్రో ఎంటరైటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని చెప్పారు. కర్నూలు నగరంలో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం క్రీడాకారులకు ఆపిల్ పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకుడు వెంకటేష్ పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి 30 కుటుంబాలు

● **పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వై. ప్రదీప్ రెడ్డి**

**మంత్రాలయం, ఏప్రిల్ 14,(శ్రీచక్ర) :**

మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి కి షాక్ తగిలింది. గత 30 సంవత్సరాలుగా టీడీపీ లో కొనసాగిన నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్సీపీలో చేరారు. రచ్చుమర్రి గ్రామానికి చెందిన జెట్టి నరసింహులు, పద్మనాభం, వీరేష్, చిన్న వీరేష్, నర్సయ్య, చిన్నారెడ్డి, వీరన్న, తాయన్న, రామిరెడ్డి, నరసింహులు, సుధాకర్, హనుమంతు, బొబ్బిలి, అసేని, రంగన్న వీరితో పాటు 30 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వీరికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి, వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రాలయం నియోజకవర్గం లో గత మూడు పర్యాయాలుగా వచ్చిన మెజారిటీ కంటే ఈ సారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గెలుపు కోసం పని చేస్తామని పార్టీ లోకి చేరిన నాయకులు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నేత కు శాలువ కప్పి, గజమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకోబా, రోగప్ప, రవి రెడ్డి, బొజ్జప్ప, శ్రీనివాసులు, నారయణ, నాగేష్, నర్సిరెడ్డి, రాము, రాజు వీరితో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# సీఎం వైఎస్. జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడి బాధకరం

- వైఎస్సార్సీపీ కి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే దాడులు.
- గల్లీ రాజకీయాల నుంచి ఢీల్లీ రాజకీయాలకు వరకు జగన్ మోహన్ రెడ్డి ని ఓడించాలని కూటమి ఏర్పాటు చేసుకున్నారు.
- జగన్ మోహన్ రెడ్డి గెలుపు ను ఆపడం ఎవరి తరం కాదు
- నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 14,(శ్రీచక్ర) :**

ఏపీలో జూన్ 4న చంద్రబాబు కూటమి గల్లంతు కావడం ఖాయమని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిన్నటి రోజున విజయవాడ లో సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడి చాలా బాధాకరమన్నారు. ప్రజల్లో వైఎస్సార్సీపీ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. గల్లీ రాజకీయాల నుంచి ఢీల్లీ రాజకీయాలకు వరకు జగన్ మోహన్ రెడ్డి ని ఓడించాలని చంద్రబాబు కూటమి ఏర్పాటు చేసుకున్నారు. జగన్ మోహన్ రెడ్డి గెలుపు ను ఆపడం ఎవరి తరం కాదని ధీమా వ్యక్తం చేశారు. ఏపి సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడిని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఖండించారు. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైఎస్సార్సీపీ ని స్థాపించారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి పార్టీ స్థాపించిన రోజు నుంచి నేటి వరకు ఎక్కడా కూడా ప్రజాదరణ తగ్గలేదు. 2018 లో విశాఖ ఎయిర్ పోర్ట్ లో జగన్ మోహన్ రెడ్డి పై శీను అనే వ్యక్తి కత్తితో దాడి చేస్తే గాయపరిస్తే దానిని కొడి కత్తి డ్రామా అని హేళన చేశారు. నిన్న విజయవాడ నడిబొడ్డున భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు చేపట్టిన బస్సు యాత్ర ను చేసి ఓర్వలేకనే టీడీపీ నాయకులు ముందస్తు ప్రణాళికల ప్రకారం రాయి తో దాడి చేసి గాయపరిచారు. గాయపడినప్పటికి ప్రథమ చికిత్స పొంది యాత్రను కొనసాగించారు. వైద్యుల సూచన మేరకు వెంటనే విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి అయి ఉండి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మీద దాడి జరిగితే సానుభూతి తెలిపేది పోయి హేళన చేయడం బాబు అలవాటు గా మారింది. సానుభూతి




కోసమే దాడి చేయించుకోవాల్సిన అవసరం జగన్ మోహన్ రెడ్డి కి లేదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, పక్కా రాష్ట్రాలైన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ వారి తరుపున సానుభూతి తెలిపి త్వరగా కోలుకోవాలని కోరారు. చంద్రబాబు కూటమి ఎన్ని దాడులు చేసిన వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ ధైర్యం గా ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి, వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, మండల నాయకులు పెట్రోలు బంక్ శీనన్న, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం కృషి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**మంత్రాలయం,ఏప్రిల్ 14,(శ్రీచక్ర) :**

అంబేడ్కర్ ఆశయ సాధనకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేశారని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డి పాలన లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అన్ని కులాల వారికి ప్రజా ప్రతినిధులు గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈయనతో పాటు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు జి. భీమిరెడ్డి, వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవ్వడం లేదు

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 14(శ్రీచక్ర):**

రాష్ట్రంలో బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవ్వడం లేదని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నగరంలోని పాతబస్టాండులో ఉన్న ఆయన విగ్రహానికి టి.జి భరత్, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, తదితరులు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఏపీలో అంబేద్కర్ రాసిన నిజమైన రాజ్యాంగం అమలు కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం ప్రతి పౌరుడు ముందుకొచ్చి ఓటు హక్కును సరైన విధంగా ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. ఇక అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో తమ టిజివి సంస్థల తరుపున సహకారం అందించినట్లు టి.జి భరత్ గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన ఇంచార్జి అర్షద్, దళిత జేఏసీ ఛైర్మన్ బొల్లెద్దుల రామకృష్ణ, దళిత సంఘాల నాయకులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టి.జి కుటుంబం మేలు కోరే వ్యక్తి డాక్టర్ ఇస్మాయిల్

- డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 14(శ్రీచక్ర):**

డాక్టర్ కె.ఎం ఇస్మాయిల్ ఎప్పుడూ తమ టి.జి కుటుంబం మంచి కోరే వ్యక్తి అని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆదివారం డాక్టర్ ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా ఎంపీ అభ్యర్థి నాగరాజు, టిడిపి, జనసేన నేతలతో కలిసి టి.జి భరత్.. ఇస్మాయిల్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ తమ కుటుంబానికి ఇస్మాయిల్‌తో ఎంతో అనుబంధం ఉందన్నారు. తన తండ్రి టి.జి వెంకటేష్ కోసం విదేశాల నుండి ఎంతో శ్రమపడి బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను ఇస్మాయిల్ తీసుకొచ్చారని టి.జి భరత్ గుర్తుచేసుకున్నారు. ఎప్పుడూ తాము బాగుండాలనే ఆయన ఆలోచనలు ఉండేవన్నారు. టి.జి వెంకటేష్‌ని, డాక్టర్ ఇస్మాయిల్‌ని రామ్,రహీమ్ అని వీరితో అనుబంధం ఉండేవాళ్లు పిలుచుకుంటారన్నారు. డాక్టర్ ఇస్మాయిల్ లేని లోటు తీర్చలేనిదన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ సారి కూడా ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని వేరే విధంగా ఆలోచించొద్దని భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాషా, మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ ఆలీఖాన్, జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి నేతలు అబ్దుల్ రజాక్, జుబేర్ ఆలీఖాన్, అడ్వకేట్లు మెహబూబ్ బాషా, షంషుద్దీన్, రమీజ్, రఫిక్, యూనుస్, బషీర్ అహ్మద్, సద్దాం, టిడిపి, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి




**మంత్రాలయం, ఏప్రిల్ 14,(శ్రీచక్ర) :**


రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు మంత్రాలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి ఆదివారం సాధారణంగా నిర్వహించారు. మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయం దగ్గర నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ , అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శెట్టి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి యల్లారెడ్డి,బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, నాడిగేని వీరా రెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్ రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, గవిగట్టు ఈరయ్య, గుండాల ఈరయ్య, కప్పయ్య, భీమయ్య,చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణా రెడ్డి, పల్లెపాడు మాజీ సర్పంచ్ చంద్ర, జనార్ధన్ ,యస్ సి సెల్ నాయకులు యోబు, శివ, బెళగల్ సర్పంచ్ రామయ్య, బసవలింగప్ప, దావీదు, చిదానంద, బెళగల్ గుండేష్, రాజశేఖర్ రెడ్డి,ఉసేని ,సాతునూరు ఉలిగయ్య, వగరూరు అబ్దుల్, బసలదొడ్డి క్రిష్ణ, దుద్ది నాగేష్, పెద్ద భూంపల్లి హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

- ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెద్దకడబూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**


భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందరాజు స్పష్టం చేశారు. ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు పెద్దకడబూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఫోరమ్ ఫర్ ఆర్టీఐ మరియు కాంగ్రెస్ ఆధ్వర్యంలో, సచివాలయం - 2లో పంచాయతీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జనార్ధన్ ఆధ్వర్యంలో, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆర్టీఐ జిల్లా కార్యదర్శి బొగ్గుల తిక్కన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనందరాజు, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు కోడిగుడ్ల ఏసేపు, వైసీపీ నాయకులు ముక్కరన్న అర్లప్ప, ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజు, సతీష్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఆదాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టీఐ ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు జంపన్న, లక్ష్మన్న, రాజు తదితరులను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజేయేంద్రరెడ్డి, వార్డు సభ్యులు బ్రహ్మయ్య ఆచారి, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బారుసబ్బు అంజినయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు రవి కుమార్, దుబ్బన్న, దళిత నాయకులు పాల్గొన్నారు.







# పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలి





- ఎన్నికల ప్రచారంలో వైసీపీ నేతలు

**పెద్దకడబూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండలంలోని నౌలేకల్, మేకడోణ గ్రామాలలో గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, గజేంద్రరెడ్డి, రఘురామ్, పూజారి ఈరన్న, రామాంజనేయులు, శివరామిరెడ్డి, విజేయేంద్రరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, షేర్ ఖాన్ పటేల్ ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి సంక్షేమం, అభివృద్ధికి మరోమారు బాటలు వేయాలని కోరారు. టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. టీడీపీలో నేతలకే గ్యారెంటీ లేదని, ప్రజలకేమి ష్యూరిటీ ఇస్తారని ఎద్దేవా చేశారు. ప్రతి సంక్షేమ పథకం ఇంటి వద్దకే రావాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని మరోసారి దీవించాలని తెలిపారు. అవ్వాతాతలకు ఇళ్ల వద్దకే ప్రతి నెల ఒకటో తారీఖునే పింఛన్ ఇంటికి రావాలంటే సీఎంగా జగన్ మళ్లీ రావాలని అవ్వాతాతలకు వివరించారు. టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు తెర మీదకు వస్తాయని తెలిపారు. సమాజంలో అందరికీ మేలు జరగాలంటే సీఎంగా జగన్, ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు హనుమప్ప, అంజినయ్య, శరణప్ప, బసవరాజు వెంకటేష్, హనుమంతు, నాగరాజు, నాగేంద్ర, యోగేంద్ర, బసన్న, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఘోరంగా దెబ్బతినింది

- కురువల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్, ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు
- కురువల ఐక్యత చాటి చెప్పాలన్న టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 14(శ్రీచక్ర):**

ఈ ఐదేళ్లలో రాష్ట్రం ఘోరంగా దెబ్బతినిందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని తనిష్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కర్నూలు నియోజకవర్గ కురువల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, జనసేన నేతలు, కురువ సంఘం నాయకులతో కలిసి టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్ నియోజకవర్గంలో ఉన్న 35 వేల కురువల ఓట్లు టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులమైన తమకు వేసి గెలిపించాలని కోరారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కించాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాజధాని ఎక్కడంటే చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఆరు గ్యారెంటీలు అమలుచేసి కర్నూలును అభివృద్ధి చేస్తానన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి జిల్లా రూపురేఖలు మారుస్తానని భరత్ చెప్పారు. కురువ సంఘం నాయకులందరూ ప్రతి ఒక్కరినీ కలిసి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసేలా చైతన్యం తీసుకురావాలని టి.జి భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఆర్షద్, రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, సభాధ్యక్షులు మురళి మనోహర్ , ప్రసాద్ గారు, కె. పరమేష్, ఎల్లప్పరాజు, ఆనంద్ ఉమామహేశ్వరి, శ్రీలీల, గురువులమ్మ, మహేంద్ర, పాల సుంకన్న, ఆర్టీసీ నారాయణ, నాగార్జునగారు, తౌడుశ్రీను, రామకృష్ణ, రాయలసీమ రవి, మదాసి సుంకన్న, మద్దయ్య, మద్దిలేట్టి, బత్తిన కిరణ్, మహానంది, తిరుమలేష్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీని నుంచి టీడీపీ లోకి చేరిన 16కుటుంబాలు



**మంత్రాలయం, ఏప్రిల్ 14,(శ్రీచక్ర) :**

మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో కోసిగి మండలం నేలకొసిగి గ్రామం ఐరన్ గల్ నర్సన్న, హనుమప్ప అధ్యర్యంలో టిడిపి జనసేన బిజెపి బలపరిచిన మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్.రామకృష్ణరెడ్డి సమక్షంలో వైసిపి నుంచి 16 కుటుంబాల కార్యకర్తలు కృష్ణ, వీరేష్, బాలయ్య, పరమేష్, గోవిందు, ఆంజనేయ్య, నర్సప్ప,దుబ్బురి వీరేష్, లక్ష్మన్న, కీరాలింగ,హనుమంతు, రాజు, మహేష్, చిన్న నర్సప్ప, తిక్కయ్య టీడీపీ లోకి చేరారు. వారు మాట్లాడుతూ, నెలకోసిగి గ్రామంలో ఎటు చూసినా త్రాగునీటి సమస్య భూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి.వాటికి పరిష్కార మార్గం ఉన్నా.. 15 సంవత్సరాలుగా ఉన్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చూపట్లేదని, బడుగు బలహీన వర్గాల నాయకుడు రాఘవేంద్ర రెడ్డి అయితే మా సమస్యలకు పరిష్కారం చూపుతాడనే నమ్మకంతో చేరడం సంతోషం అని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమం లో పంపాపతి, హనుమేష్, నాగలింగ, దేవరాజు, తిమ్మప్ప, నరసింహులు తిక్కస్వామి వీరేష్ పాల్గొన్నారు.

## తెల్లజుట్టును సహజంగా నల్లగా మార్చే ఆయిల్..

పూర్వం నిర్దిష్ట వయస్సు తర్వాత మాత్రమే జుట్టు పలచబడేది. ఇప్పుడు వయస్సుతో సంబంధం లేకుండా చిన్నప్పటి నుంచే బట్టతల, జుట్టు రాలడం, నెరిసిపోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.జుట్టు కుదుళ్లకు నూనె రాసుకోకపోతే చిన్నతనంలోనే జుట్టు నెరుస్తుందని పెద్దలు చెబుతుంటారు. నిజానికి జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఎక్కువ రసాయన గాఢత కలిగిన ఉత్పత్తులు వినియోగించినా చిన్నతనంలోనే జుట్టు నెరుస్తుంది. అలాగే కాలేయం, కడుపు సంబంధిత సమస్యలు ఉన్న వారికి కూడా జుట్టు నెరుస్తుంది. చలికాలంలో చాలా మంది చుండ్రు సమస్యతో బాధపడుతుంటారు. తల నిండుగా చుండ్రు రావడం వల్ల తల దురద పెడుతుంది. జుట్టు కూడా ఎక్కువగా రాలిపోతుంది. ఈ సమస్యలన్నింటినీ సహజ పద్ధతుల్లో పరిష్కరించవచ్చంటున్నారు నిపుణులు. వీటిని పాటించడం ద్వారా కేవలం 7 రోజుల్లోనే తెల్ల జుట్టు రంగు నల్లగా మారుతుంది. చలికాలంలో ఉసిరికాయలు ఎక్కువగా లభిస్తాయి. వీటిల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఉసిరి జుట్టు రంగును పునరుద్ధరించడానికి కూడా సహాయపడుతుంది. ఉసిరిని చిన్న ముక్కలుగా కోసుకుని మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దానిలో కొన్ని కరివేపాకులు వేసుకోవాలి. ఆ తర్వాత ఒక చెంచా పొడి టీ ఆకులు, ఒక చెంచా మెంతులు వేయాలి. ఈ పదార్థాలన్నీ నీరు కలపకుండా పొడి పేస్ట్‌లా తయారు చేసుకుని పక్కన పెట్టుకోవాలి. జుట్టు నల్లగా ఉంచడంలో మస్టర్డ్ ఆయిల్ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. అందుకే ఇంతకు ముందు రోజుల్లో చాలా మందికి నల్లటి జుట్టు ఉండేది. గ్యాస్ మీద పాన్ ఉంచి, అందులో కొద్దిగా ఆవాల నూనె వేసి వేడి చేసుకోవాలి. ఆ తర్వాత దానిలో ముందుగా తయారు చేసుకున్న మిశ్రమం నూనెలో వేసుకుని కలుపుకోవాలి. ఈ నూనె చుండ్రు సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది.

## గౌరు వెంకటరెడ్డి సమక్షంలో 50 మంది యువకులు టీడీపీలో చేరిక



**కల్లూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

కల్లూరు అర్బన్ 34వ వార్డు నుండి 100 కుటుంబాలు గౌరు వెంకటరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ గౌరు వెంకటరెడ్డి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరినవారుమణి, సాయి భువన్,ఉపేంద్ర,మహేష్,కిషోర్,తేజ,శేఖర్, ఫుర్కాన్,రాకేష్, వేణు, సోయెబ్,ఉమేష్,పవన్,శాలి బీ,మా బీ,శాకీర చేరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తమ రెడ్డి, యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి,సుదర్శన్ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## హిందూమతంలో కాకి చాలా ప్రత్యేకం.. ?

హిందూ మతంలో గ్రహాలకు ప్రత్యేక స్థానం ఉంది. నవ గ్రహాల్లో సూర్యుడి తనయుడు శనీశ్వరుడిని న్యాయ దేవుడు అని పిలుస్తారు. శనీశ్వరుడు శివునికి గొప్ప భక్తుడు. కర్మ ప్రదాత అయిన శనీశ్వరుడు వ్యక్తికి చేసే పనులకు తగిన ఫలితాలను ఇవ్వడమే కాదు.. మంచి పనులను చేసే వ్యక్తిపై తన ఆశీర్వాదాలను ఇస్తాడు. చెడు కర్మలు చేస్తే తగిన విధంగా శిక్షలను ఇస్తాడు. శనీశ్వరుడు సాధారణంగా చేతిలో కత్తి, విల్లుని ధరించి దర్శనమిస్తాడు. ఇవి శిక్షలకు, న్యాయాలను ఇచ్చే సామర్థ్యానికి సూచనగా భావిస్తారు. అయితే శనీశ్వరుడు కాకిపై స్వారీ చేస్తూ కనిపిస్తాడు. అయితే శనిదేవుడికి ఒకటి కాదు 9 వాహనాలు ఉన్నాయి. ప్రతి వాహనానికి ఒక విశిష్టత ఉంది. పురాణాల ప్రకారం శనీశ్వరుడి వాహనం అయిన కాకి ఆధ్యాత్మిక జీవుల్లో ఒకటి. ఇది ప్రమాదాన్ని సులభంగా పసిగట్టడమే కాకుండా.. తాను ఎక్కడ నివసించినా ఆ పరిసరాలు అందంగా ఉండేలా చూస్తుంది. ఆనందాన్ని ఇస్తుంది. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల కాకులు ఎప్పుడూ అనారోగ్యం బారిన పడవని కూడా నమ్మకం.

కాకి శనీశ్వరుడు వాహనం ఎలా అయింది?

హిందూ పురాణాల ప్రకారం సూర్యుడి భార్య సంధ్య . సూర్యుడి వేడిని తట్టుకోలేక తన నీడను సృష్టించి ఛాయ అనే పేరుతో సూర్యుడి సేవకు వినియోగించి తపస్సు చేయడానికి వెళ్ళింది. సంధ్య తన ఇద్దరు పిల్లలైన యమ, యమునా దేవిని ఛాయకు అప్పగించింది. సంధ్య తపస్సు ముగిసే సమయానికి ఛాయ .. సూర్యుడులకు శనీశ్వరుడు జన్మించాడు. ఈ విషయం సంధ్యకు తెలియగానే ఆమె చాలా కోపం వచ్చింది. సూర్య దేవుడుకి అసలు విషయం తెలిసి ఛాయను, శనీశ్వరుడిని విడిచిపెట్టాడు. సంధ్య , సూర్యుడుల ప్రవర్తనకు విచారంతో.. ఛాయ శనీశ్వరుడుతో కలిసి అడవికి వెళ్ళింది. ఛాయ.. శనీశ్వరుడు అడవిలో నివసిస్తున్నారని తెలుసుకున్న సూర్యుడు, వారిద్దరినీ చంపడానికి అడవికి నిప్పంటించాడు. ఆ తర్వాత ఛాయ నీడగా మారి మంటల నుండి తప్పించుకుంది. అయితే శనీశ్వరుడు మంటల్లో చిక్కుకున్నాడు. అంతేకాదు శనీశ్వరుడుతో కలిసి అడవుల్లో నివసిస్తున్న వారు మరణించారు. ఈ సమయంలో ఒక కాకి ఆ మంటల నుండి శనీశ్వరుడిని బయటకు తీసింది. అప్పటి నుంచి కాకి శనీశ్వరుడికి ఇష్టమైనదిగా మారింది. ఆ తర్వాత కాకిని తన వాహనంగా చేసుకున్నాడు. ఒకరోజు కాకి శనిదేవునితో కలిసి కాకిలోకం చేరుకుంది. కాకి తల్లి శనీశ్వరుడిని తన కొడుకు అని సంబోధించి ప్రేమ, ఆప్యాయతలను పంచింది. కాకి తన తల్లిని శనీశ్వరుడు కూడా తమ ఉంచుకుందామని కోరతాడు. దీంతో శనీశ్వరుడు తన ఉంచుకుని ప్రేమగా చూసుకుంటుంది. అనంతరం శనిదేవుడు కాకిని తన వాహనంగా చేసుకున్నాడు.

## కర్నూలు టీడీపీ పార్లమెంటు జిల్లా అధ్యక్షులుగా తిక్కారెడ్డి

**మంత్రాలయం, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



కర్నూలు జిల్లా టీడీపీ పార్లమెంటు అధ్యక్షులుగా పాలకుర్తి తిక్కారెడ్డి ని నియమిస్తూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదివారం ఆదేశాలు జారీ చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో హర్షం వ్యక్తమవుతోంది.

## కీరదోస జ్యూస్‌తో అధిక బరువుకు చెక్..!

ఇప్పటి రోజుల్లో దాదాపు అందరూ ఎదుర్కొంటున్న సమస్య పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు. శరీరంలో పేరుకుపోవడం వలన అనారోగ్య సమస్యలు మొదలవుతాయి.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నబరువు తగ్గించుకోవాలన్నా మనం తీసుకునే ఆహారంలో మార్పు. ఎంతైనాఅవసరం.బరువు తగ్గించుకోవడం ప్రతి ఒక్కరికి అనివార్యంగా మారింది.చాలా మంది ఈ సమస్యతో బాధపడుతు న్నారు. అనేకమందిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు హై బీపీ, డయాబెటిస్ వస్తున్నాయి. అలాంటివారు నిత్యం వ్యాయామం చేయాలి. దాంతోపాటు కింద చెప్పిన విధంగా రోజు తీసుకోవాలి. దీంతో అధిక బరువు బాణపొట్ట సమస్యలు రెండేటి నుంచి విముక్తి లభిస్తుంది. ఈ కీరదోస జ్యూస్ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. కీర దోసకాయ తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. ఆ ముక్కల్లో ఒక నిమ్మకాయను పూర్తిగా రసం పిండాలి. ఒక టేబుల్ స్పూన్ అల్లం రసం, రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జ్యూస్, ఒక కప్పు నీటిలో ఆ మిశ్రమం వేయాలి. అనంతరం అన్నిటిని మిక్సీ పడితే జ్యూస్ తయారైనట్టే దీన్ని రోజు తాగడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. అవేంటంటే.. కీరదోస జ్యూస్ ను రోజు తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. బాన పొట్ట కరిగిపోతుంది. శరీరంలో ఉండే విష పదార్థాలు బయటికి వెళ్లిపోయి శరీరం శుభ్రంగా మారుతుంది. శరీరంలో అతిగా ఉండే నీరు తొలగిపోతుంది. సాధారణమైన కీరాలో సాధారణ గుణాలు ఉన్నాయి. కీరా లో శరీరానికి కావాల్సిన అనేక విటమిన్లు ఉన్నాయి. ఈ కీరాలో మెగ్నీషియం, సిలికాన్ తో పాటు ఇంకా అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. ఈ పోషకాలు ఉండటం వల్ల శరీరం అనారోగ్యాల బారిన పడకుండా ఉంటుంది. మనకు రక్షణ కలుగుతుంది. ప్రతిరోజు కొన్ని కీర ముక్కల్ని తినడం వలన బరువు తగ్గుతారు. శరీరంలోని మలినాలు కూడా తొలగిపోతాయి



# అంబేద్కర్ ఆశయ సాధనకు తెలుగుదేశం కృషి..!





- భారతదేశ ఖ్యాతిని దశదిశలా చాటిన గొప్ప మేధావి అంబేద్కర్..!
- ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే దేశ పౌరులందరికీ ఓటు హక్కు..!
- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సునీల్

**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

ప్రజలందరూ సమాన హక్కులతో సంతోషముగా జీవించాలన్న అంబేద్కర్ ఆశయ సాధనకు తెలుగుదేశం కృషి చేస్తుందని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తమ్ముడు కాకర్ల సునీల్ పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్133 వ జయంతిని పురస్కరించుకుని, ఆదివారం నాడు ఉదయం వింజమూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్న కుమార్ సమక్షంలో కాకర్ల సునీల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల సునీల్ మాట్లాడుతూ భారతావని మదిలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప మహనీయుడు, రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రపంచదేశాల్లో భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ ప్రజలందరూ అన్ని హక్కులతో స్వేచ్ఛగా జీవించడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మతాలు, కులాలు, జాతి, లింగ వివక్ష లేకుండా మొట్టమొదటిసారిగా మన దేశంలోనే 1950లో ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు కల్పించిన గొప్ప దార్శనీకుడు అంబేద్కర్ అని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించుకోవడం మనందరికి ఎంతో గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నేలటూరి జాషువా, విజయ్, నేలటూరి అబ్రహం కిరణ్, ఎంపీటీసీ తాళ్లూరి దయానంద్ లాభాన్, సుకుమార్, వెంగయ్య, నూనె ప్రసాద్,దమ్ము పెద్దయ్య, లోకసాని రవికుమార్ హజరత్ అయ్యా స్వర్ణ కొండయ్య ,పి తిమోతి, రఘు, ఓబులాపురం దేవానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాపూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన నెల్లూరు జిల్లా ఎస్పి ఆరిఫ్ ఆఫీజ్



**రాపూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని రాపూర్ పోలీస్ స్టేషన్ ను నెల్లూరు జిల్లా నూతనంగా నియమితులైన ఆరిఫ్ హఫీజ్ సందర్శనలో భాగంగా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులు వాటి పురోగతికి సంబంధించిన వివరాలన్నీ బోర్డులపై తప్పని సరిగా నమోదు చేయాలని నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ ఆదేశించారు ఆదివారం నెల్లూరు జిల్లా రాపూరు పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు రానున్న ఎన్నికల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.మండలంలో సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రతిష్ట భద్రత కల్పించాలన్నారు ఎక్కడ అసంఘిక సంఘటనలు జరగగకుండా చర్యలు చేపట్టాలన్నారు.

## రాపూరు బిట్టు వన్ సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**రాపూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

ఉమ్మడి నెల్లూరు రాపూరు పట్టణం నందు బిట్ వన్ సచివాలయంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం పాటుబడిన మహా నేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ మరియు రాపూరు మేజర్ పంచాయతీ సచివాలయాల పంచాయతీ కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

## మేకపాటి మాల్యాద్రి నాయుడుకు ఘన సత్కారం

- ఏపీసిఆర్పియఫ్ రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు



**ఉదయగిరి, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫారం అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు ను ఘనంగా సత్కరించిన కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫామ్ రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్. ఏపీ సి ఆర్ పి ఎఫ్ రాష్ట్ర రెండవ ఆఫీస్ పీ పీ కుంట దగ్గర ఆదివారం నాడు అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై తనదైన శైలిలో పోరాటం చేస్తున్న మేకపాటి అంతేకాకుండా భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులుగా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు అందే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ నియోజకవర్గ ప్రజలకు పార్టీలకతీతంగా వ్యక్తిగతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అలాగే దుత్తలూరు లోని నర్రవాడ శ్రీ వెంగమాంబ గోశాల ఆకలి కేకలను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి అంతే కాకుండా పలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే విధంగా తన వంతు సహాయ సహకారాలు అందించి గోశాల లోని ఆవులను ఆకలి కేకలి బాధలను తీర్చినటువంటి నాయకులు మేకపాటి అని పలువురు కొనియాడారు. అలాగే ఇంకా మరెన్నో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వినియోగదారుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఉదయగిరి నియోజకవర్గం ప్రెసిడెంట్ మేకపాటి మాల్యాద్రి నాయుడు ని రాష్ట్ర అధ్యక్షులు తిరిపాలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల ఫోరం సభ్యులు నీతి నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణతో స్వశ్చందంగా పనిచేయాలని కోరారు నా సేవలను గుర్తించి నన్ను ఘనంగా సన్మానించిన ఏపీ స్టేట్ అధ్యక్షులు డాక్టర్ కుడారి తిరుపాల్ ఫోరం సభ్యులకు క్రృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఉదయ్ కుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున రాష్ట్ర డెవలప్మెంట్ ఆర్గనైజర్ హనుమా రెడ్డి రాష్ట్ర మీడియా ఇంఛార్జి సుబ్బారెడ్డి రాష్ట్ర మహిళా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మమూల నెల్లూరు డివిజన్, కావలి డివిజన్, ఆత్మకూరు డివిజన్,కడప, అన్నమయ్య జిల్లాల ఫోరం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి అరటి పండుతో సులువుగా బరువు తగ్గండి..!

పచ్చి అరటిపండులో అధిక పోషక విలువలు ఉంటాయని ఆహార నిపుణులు అంటున్నారు. దీనిలో విటమిన్ 6, మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి.ఈ పచ్చి అరటి పండు తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు ఎంటో తెలుసుకుందాం. ప్రతి రోజు పచ్చి అరటిపండు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిలో శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి.. పచ్చి అరటిపండులో అధిక పీచు పదార్థం ఉంటుంది. దీని వల్ల జీర్ణక్రియ వ్యవస్థ మెరుగుపడుతుంది. అంతేకాకుండా బ్లడె షుగర్ లెవల్స్‌ను కూడా అదుపులో ఉంచుతుంది. అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారు రోజు పచ్చి అరటి పండు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు.

## కాకర్ల ఎన్నికల ప్రచారం

**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం జనసేన భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారం వరికుంటపాడు మండలంలోని గణేశ్వరపురం గ్రామం నుండి మొదలై తూర్పు రొంపిదొడ్ల, దక్కునూరు పంచాయతీ, తూర్పు కొండారెడ్డిపల్లి పంచాయతీ, తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ, వేంపాడు పంచాయతీలలో మొదలగు గ్రామాల నందు ఎన్నికల ప్రచారం ఈనెల 16వ తారీకున అనగా మంగళవారం నాడు ఉదయం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు నియోజకవర్గం ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జగనన్నపై దాడికి ఓటుతో సమాధానం చెప్పాలి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- జగన్మోహన్ రెడ్డి పై పథకం ప్రకారమే దాడి. విక్రమ్ రెడ్డి వెల్లడి

**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**




రాష్ట్రంలో ఐదేళ్ల పాటు జనరంజక పాలన అందించి ప్రజలందరితో మమేకమయ్యేందుకు మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రలో వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రిపై జరిగిన సంఘటనకు మే 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో ప్రజలు సమాధానం చెప్పాలని, ఇప్పుడు ఎవరూ కూడా సంయమనం కోల్పోవద్దని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండ్ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోసం తొలి నుంచి తెలుగుదేశం పార్టీ వారి నాయకులను, కార్యకర్తలను దాడులు చేయమని, రెచ్చగొట్టే విధంగా మాట్లాడమని, అవాస్తవాలు ప్రచారం చేయమని చెబుతూనే ఉన్నారన్నారు. గత సంవత్సరాల కాలంగా టీడీపీ, జనసనే నాయకులు తమ పచ్చమీడియా ఛానెళ్ల ద్వారా, సామాజిక మధ్యమాల ద్వారా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతూ ప్రతిపక్షాలను విమర్శలు చేస్తూ వస్తున్నారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి జరిగిన దాడిపై కూడా ప్రతిపక్ష పార్టీలు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. సానుభూతి కోసం ఇలాంటి అకృత్యాలు చేయాల్సిన అగత్యం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని ప్రజలే గమనిస్తే జరిగిన దాడిలో ఒక్క అంగుళం కింద తగిలి ఉన్న కన్ను పోయేందని, పక్కకు తగిలి ఉంటే ప్రాణమే పోయేదని, దీనిని బట్టి చూస్తే విసిరిన రాయి బయట నుంచి మాత్రమే వచ్చిందన్న విషయం స్పష్టమవుతుందని అన్నారు. ప్రజలందరికి సంక్షేమాన్ని అందించారు కాబట్టే ఆ దేవుడి దయతో ప్రజలందరికి ఆశీర్వాదంతో జగన్ననకు ఏం జరగలేదని, ఇలాంటి పరిస్థితుల్లో మనం ఎలాంటి తొందరపాటు పనులు చేయకుండా ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ దీనిపై అవసరమైన చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నామని అన్నారు. గతంలో 151 స్థానాల్లో గెలిపించిన ప్రజలు సంక్షేమ పాలనను చూశారని, ఈ దఫా జరిగే ఎన్నికల్లో అంతకు మించి ఫలితాన్ని తప్పక ఇస్తారని నమ్మకంగా చెబుతున్నామని, వైఎస్సార్సీపీ సంక్షేమ ప్రభుత్వం తప్పకుండా ప్రజలకు సేవ చేస్తుందని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు.

## బొల్లినేనిను కలిసిన కాకర్ల



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని తెలుగుదేశం జనసేన బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ శనివారం నాడు హైదరాబాదులో ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు హైదరాబాదులోని నివాసం ఉంటున్న వారితో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ సమావేశం అనంతరం ప్రస్తుతం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ హైదరాబాదులో నివాసం ఉంటున్న మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు ని కలిసి ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నైన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించ వలసినదిగా అభ్యర్థించారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# ఆత్మకూరులో టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

- మేకపాటి సొంత మండలంలో వలసల జోరు
- అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి
- తారుమారు కానున్న వ్యూహాలు
- వేసవిని తలపిస్తున్న రాజకీయ వేడి

**ఆత్మకూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



ఆత్మకూరు నియోజవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి సొంత మండలం అయిన మర్రిపాడు మండలంలో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. మేకపాటి కుటుంబీయులైన బిజివేముల సురేంద్ర నాథ్ రెడ్డి సైతం సైకిల్ ఎక్కడం అంటే ఆ మండలంలో వైకాపా పరిస్థితి ఏమిటో తేటతెల్లమవుతుంది. అంతేకాకుండా సొంత గ్రామమైన బ్రాహ్మణపల్లి లో కూడా వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.. ఇదే విధంగా అన్ని మండలాల్లోనూ వైకాపా నుండి నాయకులు కార్యకర్తలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరడం విశేషం. ఆత్మకూరు రూరల్ మండలం నుండి సాక్షాత్తు మండల ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం తీర్థం పుచ్చుకోవటంతో వైకాపా పరిస్థితి ఎంత బలహీనంగా మారుతుందో అర్థమవుతుంది. అంతేకాకుండా ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్ తెలుగుదేశం కండువా వేసుకొని పార్టీలోకి రావడం జరిగింది. కాగా మున్సిపల్ కౌన్సిలర్లు కూడా తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆత్మకూరు టౌన్ లో కూడా తెలుగుదేశం బలంగా ఉందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. చేజర్ల మండలంలో బలమైన వర్గమైన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు అనుచరుల వర్గం సైతం ఆనం రామనారాయణ రెడ్డి పంచన చేరారు. సాక్షాత్తు కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఆనం రామనారాయణ రెడ్డికి మద్దతు ప్రకటించి ప్రజాగళంలో నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశంసలు అందుకొంటూ ప్రచారంలో పాల్గొనడంతో ఆ మండలంలో తెలుగుదేశం పార్టీ దూసుకుపోతుంది. అంతేకాకుండా సంగం, అనంతసాగరం, ఎ ఎస్ పేట, మండలాల్లో మేము తక్కువ కాదు అంటూ టిడిపిలోకి వలసలు ఊపందుకుంటున్నాయి. దీంతో 2014 నుంచి ఈ నియోజకవర్గంలో చక్రం తిప్పిన మేకపాటి కుటుంబీకులు ఈ దఫా ఈ ఎన్నికల్లో వలసలను ఆపలేకపోవడంతో.. తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా బలపడిందని, భారీ మెజార్టీ దిశగా దూసుకో వెళుతుందని రాజకీయ విశ్లేషకులు సైతం అంచనా వేస్తున్నారు. నామినేషన్ ఘట్టం ప్రారంభమై ప్రచారం ఉధృతమైతే తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర రెట్టింపు తప్పదంటున్న టిడిపి అనుచరులు. మరి రాబోయే రోజుల్లో ఆత్మకూరు నియోజవర్గంలో రాజకీయ సమీకరణాలు ఏ స్థాయిలో మారుతాయో ఎవరికి లాభిస్తాయో.. వేచి చూడాలి. మొత్తం మీద ఆత్మకూరు నియోజవర్గంలో ఆనం రామ నారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కావడం.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కావడం.. వీరీ స్పీడ్ కు తోడు మాజీ ఎమ్మెల్యేలు కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బొల్లినేని కృష్ణయ్య నాయుడు, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిలు అండగా ఉండడం మరింత బలాన్ని ఇస్తోంది. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ కన్నబాబు మద్దతు ఇవ్వడం మరింత బలాన్ని చేకూరుస్తోంది. మాజీ మండలాధ్యక్షులు పుట్టం బ్రహ్మారెడ్డి, అన్నలూరి శ్రీనివాసులు నాయుడు తెలుగుదేశం పార్టీలోకి రావడం తో మండలంలో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదిగింది. కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీకి విస్తృత ప్రచారం చేయడంతో తెలుగుదేశం పార్టీకి మంచి ఊపు అందుకున్నది. ఆత్మకూరు నియోజవర్గంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు తెలుగుదేశం పార్టీలో చేరడంతో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతోంది. మేకపాటి కుటుంబ సభ్యులు సైతం తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకడంతో ఈ దఫా ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయాలు ఆసక్తిగాను.. తీవ్ర చర్చనీయాంశం గా మారాయి. ఇదిలా ఉండగా ఆత్మకూరు టౌన్ లో మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జరుపుతున్న ఎన్నికల ప్రచారానికి అనుహ్య స్పందన లభిస్తోంది. భారీగా ప్రజలు పాల్గొంటూ.. బ్రహ్మరథం పడుతున్నారు. అంతేకాకుండా వారి తనయ ఆనం కైవల్యా రెడ్డి ప్రచారంలో దూసుకు పోతోంది. తండ్రికి తగ్గ తనయ గా నిరూపించుకుంటుంది. కనిపించిన ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ.. చిరునవ్వుతో కరపత్రాలు పంపిణీ చేస్తూ.. తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరుతుంది. ఈ నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డి సునాయాసంగా విజయం సాధిస్తారని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## జగన్‌పై దాడిని ఖండించిన రాపూరు జేసీఎస్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి



**రాపూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు పట్టణం నందు జగన్మోహన్ రెడ్డి పై ఎన్నికల ప్రచారంలో రాయితో దాడి చేసినందువలన రాపూరు పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ రెడ్డి రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న స్పందన ఓర్వలేక చంద్రబాబు నాయుడు తన దురి బుద్ధితో గుర్తు తెలియని వ్యక్తులతో దాడి చేయించాడు అని తెలిపారు మరియు ఇలాంటి పనులు ఎన్ని చేసినా జగన్మోహన్ రెడ్డి భయపడే వ్యక్తి కాదు రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి ప్రజలే తమ ఓటుతో సరైన బుద్ధి చెబుతారని అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాదర్ బాషా ఏటూరు మురళీమోహన్ రెడ్డి అల్తాఫ్ బాయ్ మాద మాల పిచ్చిరెడ్డి వెంకటసుబ్బయ్య అబ్దుల్ గని చిన్న మస్తాన్ జయరామయ్య కోకిల బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మన్నేటి వెంకటరెడ్డి

**ఉదయగిరి, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త మన్నేటి వెంకట్ రెడ్డి ను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు నియమించారు. ఈ సందర్భంగా మన్నేటి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించి నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు కు, నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్రమ రవాణా జరగకుండా చూడాలి

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి అంతరాష్ట్ర తనిఖీ కేంద్రం వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ అమరావతి కె.విజయ ఆధ్వర్యంలో ఆది వారం వాహనాలు పరిశీలించారు. చెకోపోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించా లన్నారు. ఈ సందర్భంగా పలు వాహనాలు ఆమె స్వయంగా తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి వస్తువులు అక్రమ రవాణ జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులో ఉన్న కారణంగా నగదు, మద్యం ఇతర వస్తువులు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నం అన్నారు. 50వేల పైబడి నగదు తీసుకెళకూడదు అని అన్నారు.

## జీలుగుమిల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం 10 గంటలకు జీలుగుమిల్లి గ్రామంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ కాలనీవాసులు యూత్ వారు అందరూ కలసి నిండు మనసుతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ తలారి సతీష్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారత రాజ్యాంగం రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని, నవభారత వికాసానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడిచి నపుడే ఆయనకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యూత్ ప్రెసిడెంట్ , కమిటీ సభ్యులు, అంబేద్కర్ యూత్ ,ప్రజా సంఘా నాయకులు, పాత్రికేయులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను జీలుగుమిల్లి మండలం దర్భ గూడెం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ కుమ్మరపల్లి ప్రకాశం, బాబు జగ్జీవన్ రావ్ ప్రెసిడెంట్ కలపాల రాము మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు. సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలో 500 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్న ఉషారాణి ఎంపీటీసీ సున్నం సురేష్, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆదూరి రాంబాబు, పి.సత్తయ్య, తగరం నాగు, దాసరి రవి, గుర్రం సుధాకర్, వెంకటరత్నం, కర్రిపోతుల దావీదు, కాంతారావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడి పట్ల నిరసన




**కుక్కునూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

సిద్ధం బస్సు యాత్రలో భాగంగా విజయవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై గ్ దుండగులు దాడి చేసి గాయపరచడాన్ని నిరసిస్తూ పోలవరం శాసనసభ్యుడు తెల్లం బాలరాజు ఆదివారం కివ్వాక గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ,జగనన్న చేస్తున్న బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో అది చూసి ఓర్వలేక ఓటమి భయంతో కొంతమంది ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులను ప్రజలు హర్షించరన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహారాజు నాయకులు రావు వినోద్ సుర్ల రాము పగిల్ల అల్లేష్, ప్రవీణ్, బట్టు వీరబాబు, సుందర్ రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ మీఇంటి వద్దకే పెన్షన్ రావాలంటే మళ్ళీ జగన్ అన్న రావాలి

- ఇర్రి కృష్ణారెడ్డి, గాయకవాడ సుభాషిణి

**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



ఎన్నికల ప్రచారంలో భాగంగా పామూరు పట్టణంలో విస్తృతంగా పర్యటన చేస్తున్న వైసిపి నాయకులు. ఈ సందర్భంగా పెన్షన్ తీసుకుంటున్న మహిళతో కృష్ణారెడ్డి, సుభాషిణి లు సంభాషిస్తూ అవ్వ మీ ఇంటి వద్దకే పెన్షన్ రావాలంటే మళ్ళీ జగన్ అన్న ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోటపాటి జనార్ధన్ రావు

**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కనిగిరి నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ రాజకీయ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్ రావు ను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించారు. ఈ సందర్భంగా కోటపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడడం ఖాయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించి నారా చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు, డాక్టర్ ముక్కు ఉగ్రకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## రక్తపోటు అదుపులో ఉండాలంటే..?

ప్రస్తుత రోజుల్లో చాలామంది అధిక రక్తపోటు, రక్తపోటు సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ అధిక రక్తపోటు కారణంగా ఉన్నట్లుండడి బీపీ అమాంతం పెరిగిపోవడం, లేదంటే అమాంతం తగ్గిపోవడం వల్ల అనేక రకాల సమస్యలు వస్తూ ఉంటాయి. అయితే ఈ రక్తపోటు సమస్యలు తరచుగా వస్తూ ఉంటే దాని ప్రభావం గుండెపై పడుతుంది. దీని కారణంగా గుండె పోటు, మధుమేహం, మూత్రపిండాలలో తీవ్ర సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచాలి అంటే నాలుగు రకాల పానీయాలు తాగాలి అంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..ఆమ్లా, అల్లం రసం.. ఆమ్లా లేదా ఉసిరి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తపోటు అభివృద్ధిని నిరోధిస్తుంది. అల్లంలో రక్తనాళాలు విస్తరించే వాసోడైలెష్న్ ను ప్రోత్సహించే సమ్మేళనాలు ఉన్నాయి. ధనియాల నీరు.. ధనియాలు లేదా కొత్తిమీర సారం మూత్ర విసర్జనగా పని చేస్తుంది. శరీరంలోని అదనపు సోడియం, వ్యర్థాలని బయటకి పంపించడంలో సహాయపడి రక్తపోటుని తగ్గిస్తుంది. బీట్ రూట్ టొమాటో జ్యూస్.. బీట్ రూట్ ల్లో నైట్రేట్ పుష్కలంగా ఉంటుంది. దీనికి రక్తపోటుని తగ్గించే సామర్థ్యం ఉండి. నైట్రేట్, నైట్రిక్ ఆక్సైడ్ ను ఉత్పత్తి చేసి రక్తప్రవాహంలో దాని సాంద్రత పెంచుతుంది. ఎండోథెలియల్ పనితీరుని ఆప్టిమైజ్ చేస్తుంది. ఇక టొమాటో సారం లైకోపీన్, బీటా కెరోటిన్, విటమిన్ ఇ వంటి కెరొటీనాయిడ్లు కలిగి ఉంటుంది.

# బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్

● డా కొప్పుల విజయ్ కుమార్

**కడప, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆశాజ్యోతి డా. బి. ఆర్. అంబేద్కర్, ఆ పేరు వింటేనే ఒక ధైర్యం అని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా విజయ్ కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొని ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ పేరు వింటేనే అదో ధైర్యం. దళితులు, గిరిజనులు, మైనారిటీలకు ఆయనొక ఆశాజ్యోతి అన్నారు. బడిలో.. గుడిలో.. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా తట్టుకొని ఆయన నిలబడ్డారన్నారు. ఈ సమాజంలో రుగ్మతలపై చివరి శ్వాస వరకు అంబేద్కర్ పోరాటం చేసి, సమ సమాజాన్ని స్థాపించాలని స్వప్నించారన్నారు. . ప్రతి హృదయంలో ఆయన స్థానం పదిలం అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు ఎంతోమంది తమ హక్కులు సాధించుకోగలుగుతున్నాం అన్నారు. . కులం పునాదుల మీద ఒక నీతిని, జాతిని నిర్మించలేమని కుండబద్దలు కొట్టిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, అమానవీయ ఘటనలపై ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. నోరులేని మేకలనే బలిస్తారని, సింహాలను కాదని.. అందుకే ప్రతి ఒక్కరూ సింహం మాదిరిగా బతుకాలన్నారంటే సమాజాన్ని ఆయన ఎంత సునిశితంగా పరిశీలించారో అర్థమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదని, పౌరుల నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని ఆయన ఘంటాపథంగా చెప్పారని గుర్తు చేశారు. నీ కోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు.. జనం కోసం జీవిస్తే జాతి హృదయంలో నిలిచిపోతావని గొప్పగా చెప్పిన మహానుభావులు అంబేద్కర్ గారు అన్నారు. కడప కేంద్రియ విద్యాలయ పేరెంట్స్ అసోసియేషన్ ట్రెజరర్ ఎల్. జితేంద్ర మాట్లాడుతూ మీ బానిసత్వాన్ని మీరు పోగొట్టుకోవాలని.. దేవుడు, మహానుభావుల మీద ఆధార పడవద్దని సొంతకాళ్ల మీద నిలబడి పోరాడాలనే ప్రతి మనిషిలో ధైర్యాన్ని నింపిన గొప్ప వ్యక్తి డా. బి. ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. భారతదేశమే కాకుండా ఈ ప్రపంచంపై ప్రభావం చూపిన అతిగొప్ప మంది వ్యక్తుల్లో అగ్రగణ్యులు అంబేద్కర్ అన్నారు. ఉన్నత చదువు కొందరికే పరిమితమైన రోజుల్లో.. అంటరానితనం, అస్పృశ్యత, అనాగరికం రాజ్యమేలుతున్న రోజుల్లో ఆయన అవమానాలను దాటుకొని చదివారని గుర్తు చేశారు. ఉన్నత చదువులు చదివారు. లెక్కలేనన్ని డిగ్రీలు సాధించారు. అపార జ్ఞానాన్ని సంపాదించారు. మహా మేధావిగా ఈ ప్రపంచంలో పేరుగాంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు చంద్రగిరి నారాయణ, కె. పెంచలయ్య, కె. పవిత్రన్, శ్యాంసన్ అనిల్, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి దేవదత్తం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పి ఈ టి మాస్టర్ నిత్య ప్రభాకర్, పెంచలయ్య, సామాజిక కార్యకర్తలు షేక్. జబీర్ అలీ, జూటూరు విజయ్ కుమార్, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పై దాడి కాదు రాష్ట్ర ప్రజల భవిష్యత్తుపై దాడి

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**



జగన్ పై దాడి కాదు రాష్ట్ర ప్రజల భవిష్యత్తుపై దాడి చేశారని ప్రొద్దుటూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు, సీఎం జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ, సర్వేలలో ఆయనకు వస్తున్న అనుకూలతను చూసి అసూయ తో ఆయనపై దాడి చేశారని విమర్శించారు. కుల పిచ్చి, పదవి పిచ్చి వలననే జగన్ పై దాడి చేశారని, ఇది ఆంధ్ర ప్రదేశ్ పేద ప్రజలకు పెద్ద కొడుకుపై దాడిగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల భవిషత్ పైనే దాడి చేశారని, రాష్ట్రం లో ఉన్నా పేద ప్రజలకు ఆశీస్సులే జగన్ కి శ్రీ రామరక్షా అని వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీని కోరారు. జగన్ కూడా వ్యక్తిగత భద్రత పెంచుకోవాలని సూచించారు.

## జగన్ నాటకాలను ప్రజలు నమ్మరు



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

ఎన్ని నాటకాలాడినా జగన్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలుగుదేశంపార్టీ నాయకులు నంద్యాల కొండారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మీద గులకరాయి దాడి కోడికత్తి 2.%వా% వర్షన్ అని, కేవలం సానుభూతి ఓట్ల కోసమే ఈజగన్నాటకం అని విమర్శించారు. దాడి జరిగిన సమయంలో విద్యుత్ అంతరాయం ప్రభుత్వమే భాద్యత వహించాలని తెలిపారు. వ్యవసాయం చేసే రైతుకు పొలంలో జరిగే గాయం మాత్రం కూడా జగన్ కు తగలలేదని, దీనిని కూడా రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్నారు. ఇలాంటి నీచ రాజకీయాలని, ప్రజలంతా అన్ని గమనిస్తూనే ఉన్నారని, వారు రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఒక ముఖ్యమంత్రిపై దాడి జరిగితే సెక్యూరిటీ కాపాడలేదని, ముఖ్యమంత్రిగా తనను తాను కాపాడుకోలేని వ్యక్తి ఇక రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండలం మాజీ జెడ్పిటిసి తోటా మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఈరోజు యావత్ భారతదేశం అంతా కూడా స్వేచ్ఛ వాయువులను పీల్చుకుంటూ ఉంది అంటే స్వతంత్రత ఒక కారణమైతే ఆ స్వతంత్రం వచ్చిన తర్వాత స్వేచ్ఛ భావాలకు మానవుని యొక్క స్వేచ్ఛను మనోభావాలను సంపూర్ణంగా సఫలీకృతం చేసుకునే దానికి రచన చేసిన మహోన్నతమైన మేధావి మహోన్నతం కలిగిన వ్యక్తిత్వం కలిగిన వాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు గోసా మనోహర్, పబ్బతి డేవిడ్, చింతల దానమ్మ, తాటికొండ శరత్ కుమార్, తాటికొండ బాబు, మహిళలు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో టిడిపిలో నుంచి వైసీపీలోకి చేరిక



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

అభివృద్ధిని చూసే వైసీపీ లో చేరామని 5 వ వార్డు కు చెందిన కసిరెడ్డి రమణా రెడ్డి, మరియు వారి సతీమణి మాజీ కౌన్సిలర్ కసిరెడ్డి పార్వతమ్మ తెలిపారు. ఆదివారం ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన వారు, తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బొమ్మిరెడ్డి ప్రసాద్ రెడ్డి, బొమ్మిరెడ్డి నాగముని రెడ్డి, రావుల వాసుదేవ్, రావుల కిరణ్ రెడ్డి, సతీష్, చంద్ర, సగిలి సుధాకర్ రెడ్డి, సాయి వర్ధన్ రెడ్డి, ఆదిత్య, వంశి రెడ్డి, అక్రమ్, రేవంత్, ప్రెస్ బాబు, దస్తగిరి, సాయి, చంద్ర సింహ, ఫామిద్, అబ్బాస్, బద్రి, నరేష్, రాఘవ, సునీల్, దాదాపు 50 కుటుంబాలు వైయస్అర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. వీరందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, రాజుపాలెం మాజీ ఎంపిపి మెట్టుపల్లె ప్రభాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## గోపవరం గ్రామ పంచాయతీలో ఘనంగా ఎన్నికల ప్రచారం

● రాజమల్లు శివప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆదివారం మండల పరిధిలోని గోపవరం గ్రామపంచాయతీ కేంద్రమైన గోపవరం గ్రామంలో భారీ జన సందోహం మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గోపవరం గ్రామ పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని ప్రతి గడపను తొక్కి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రొద్దుటూరు తాను చేసిన అభివృద్ధిని వ్యక్తిగతంగా సహాయపడిన విధానాన్ని వివరిస్తూ ప్రతి ఒక్క ఓటరుని ఎమ్మెల్యేగా తనకు మరొకసారి అలాగే ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్ రెడ్డికి అమూల్యమైన ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపవరం స్థానిక నాయకులు ఉప మండల అధ్యక్షుడు అసం దస్తగిరి రెడ్డి, గజ్జల వేమారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమణారెడ్డి, రంగారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రామయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమృత నగర్ టిడిపి ప్రజలు వైసీపీలోకి చేరిక

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

జగన్ పాలనాదక్షతకు నిదర్శనమే పార్టీలో చేరికలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి అన్నారు. ఆదివారం అమృత నగర్ లో టిడిపి నుండి అమృత నగర్ లో పల్లా నరసయ్య (చౌడేశ్వరి ఆలయ కమిటీ ఛైర్మన్), వారి అనుచర వర్గం బందు ఘనం కలిపి 30 కుటుంబాలు వైఎస్ఆర్సిపి తీర్థం పుర్చుకున్నారు. వీరందరికీ బంగారు రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపికి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పాలన, నవరత్నాల ద్వారా అందిన సంక్షేమం, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులమై తాము పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. అలాగే ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బండారు సత్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
ప్రకాశం

# బోండా ఉమాను మర్యాదపూర్వకంగా కలిసిన దారపనేని



**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

విజయవాడ సెంట్రల్ టిడిపి, జనసేన ,బిజెపి ఉమ్మడి అభ్యర్థి బోండా ఉమామహేశ్వరరావు ను ఆదివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికలలో కనిగిరి ప్రాంతానికి చెందినవారు నివాసముంటున్న ఎన్టీఆర్ నగర్, మధురానగర్, రాజరాజేశ్వరి నగర్, సింధూనగర్ లో నివాసం ఉంటున్న వారిని తెలుగుదేశం పార్టీ సెంట్రల్ కార్యాలయానికి తీసుకువెళ్లి పరి చేయ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రచార పర్వం భారీగా నిర్వహించి తన గెలుపునకు కృషి చేయాలని తెలిపారు. దార పనేని తో కలిసి నూతంగి నారాయణ, నూతంగి నరసింహారావు బోండా ఉమామహేశ్వరరావు ను దుశ్యాలవతో సత్కరించి పుష్పగుచ్ఛంతో సన్మానించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, డోలా శేషాద్రి




**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్గా సుపరిచితుడైన భీమ్రావు రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మొదటి న్యాయశాఖ మంత్రిగా ఆర్థిక శాస్త్రవేత్తగా, సంఘసంస్కర్తగా, కుల నిర్మూలన కోసం పోరాటం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను భరత జాతి మొత్తం ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, స్వయంకృషి నాయబ్ రసూల్, కొండిశెట్టి రమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, కోటిరెడ్డి, శ్రీనివాసరెడ్డి,కొత్తూరి గోపాల్, పువ్వాడి వెంకటేశ్వర్లు బెంగళూరు, షేక్ కాజా రంతుల్లా, మద్ది శెట్టి రమాదేవి, నూర్జహాన్, హాలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు షూరిటీతో భవిష్యత్తుకి గ్యారెంటీ కలుగుతుంది

- సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి పేద కుటుంబానికి లబ్ది చేకూరుతుంది
- సిద్ధవటం తిరుపతయ్య, షేక్ సంధాని భాష



**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

బాబు షూరిటీతో రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని, మెనీ మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందని బీసీ నాయకులు సిద్ధవటం తిరుపతయ్య, జనసేన నాయకులు షేక్ సంధాని భాషలు అన్నారు. పట్టణంలోని ప్రతి గడపకు వెళ్లి టిడిపి జనసేన బిజెపి నాయకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డిల గెలుపుకు విస్తృతంగా ప్రచారం చేశారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో, నిత్యావసరాల ధరలు, విద్యుత్ చార్జీలు, మద్యం ధరలు, బస్సు చార్జీలు, ఇసుక ధరలు అమాంతంగా పెరిగి పేద మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యాయని వారన్నారు. గాడిద తప్పిన ఆంధ్రప్రదేశ్ ను తిరిగి సస్యశ్యామలం చేయాలంటే అనుభవజ్ఞుడు సమర్థవంతమైన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మన్నం రమణయ్య, షేక్ మాచర్ల రెహమాన్, డివి మనోహర్, నీరు కట్టు నాయబ్ రసూల్, ఏడుకొండలు, గుత్తి మహి, గుత్తి మహేష్, ఉప్పలపాటి హరిబాబు, ఆవుల నారాయణ, పుప్పాల రామ్మూర్తి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులుగా శేషం పురుషోత్తం ఎన్నిక

**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



శేషం పురుషోత్తంను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులుగా ఎన్నికచేసిన రాష్ట్ర అధ్యక్షులు గుంటగాని పేతురు, సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి ఉన్న పురుషోత్తంను పామూరు మండల యూత్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ సంక్షేమ సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తానని, పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు కోడిగుంపల నాయిబ్ రసూల్, మహిళా నాయకురాలు జక్కుల వెంకటలక్ష్మి, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పోలేపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఒంగోలు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

దొనకొండ మండలం, పోలేపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మరియు ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సొసైటీ కార్యదర్శి యెనుబర. రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి మురికిపూడి సుధాకర్, గ్రామ సర్పంచి యద్దనపూడి జాన్ ప్రకాష్, ఎంపిటిసి యద్దనపూడి జాన్ మార్క్ పాల్గొని ప్రసంగించారు. బహుజన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వంగెపురపు కార్తీక్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో దళిత బహుజన బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని, ఆయన అందించిన రిజర్వేషన్ ఫలాల ద్వారా ఎంతోమంది దళిత బహుజనులు ఐఏఎస్ ఐపీఎస్ లు గా ఉన్నారని తెలిపారు. రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం కల్పించారని అన్నారు. నేడు దళితులంతా ఐక్యంగా ఉండి అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులంతా కష్టపడి చదువుకొని అవకాశాలను అందిపుచ్చుకొని పేదరికం నుండి బయటపడాలని కోరారు. నేటి కొన్ని ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాయని, అటువంటి చర్యలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కే ఎన్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మురికిపూడి వెంకటయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులను హక్కులను కాపాడుకోవాలని అన్నారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో స్థానిక పాస్టర్ తోటకూర జోసెఫ్, సంఘ పెద్దలు గురవయ్య, పెద్దదావీదు, నాగభూషణం, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మురికిపూడి వినయ్, బెజవాడ వెంకటయ్య, మురికిపూడి భూషణం, ఎనుబర వెంకటరత్నం, వీ హెచ్ పి ఎస్ నాయకులు ముండ్ల యోనా మరియు గ్రామస్తులు మహిళలు యువకులు అదిక.సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆర్యవైశ్యులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం

- ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుంది
- సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పల్లపోతు వెంకటేశ్వర్లు





**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



కనిగిరిలో జరుగుతున్న ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరవుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి ప్రకాశం జిల్లా నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు పల్లపోతు వెంకటేశ్వర్లు పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్, కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, మాజీ సర్పంచ్ సోమిశెట్టి వెంకటనారాయణ, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు, టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు ల విజ్ఞప్తి మేరకు పట్టణంలోని పద్మావతి అతిథి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు విచ్చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఆర్యవైశ్యులపై దాడులు, వ్యాపారులపై దాడులు చేశారు. వైసీపీ నాయకుల వల్ల ఎన్నో ఆర్యవైశ్య కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్యవైశ్యులు వాస్తవాలను గ్రహించి రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా, ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోన్ట్ రామారావు, బొంతల సుబ్రహ్మణ్యం, సోమిశెట్టి వేణుగోపాలరావు, ఏల్చూరి రాదయ్య, పెరుమాల్ల నరసింహారావు, కనమర్లపూడి బాల గురునాథం, కోట సురేష్ బాబు, మంచి కంటి రమేష్ బాబు, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు, కారం శెట్టి వెంకటస్వామి, సరాబు చంద్ర, మొగుళ్లూరి మధు, పలు ఆర్యవైశ్య పట్టణ ప్రముఖులు, వనిత క్లబ్ మహిళలు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించిన వైసీపీ నాయకులు





**పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**




పేదల పక్షాన పోరాటం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చివరి అస్త్రంగా దాడులు కూడా చేయడానికి సిద్ధపడ్డారని, ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో సరికాదని పామూరు మండల కన్వీనర్ గంగసాని హుస్సేన్ రెడ్డి, పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ భాష లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డులో అశేష ప్రజానీకం రోడ్ షోలో పాల్గొనడాన్ని జీర్ణించుకోలేకపోయినా కొందరు దుండగులు ముఖ్యమంత్రిపై రాయి విసరడం హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి కానీ, ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి పై దాడి చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడితే సహించేది లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

https://www.sreechakranews.com
రాజమండ్రి
శ్రీచక్ర
సోమవారం । ఏప్రిల్ । 15 । 2024
Monday । 15 । April । 2024
email: sreechakratelugu@gmail.com


# అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు!

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్లడ్ డోనర్స్ గౌరవ అధ్యక్షులు తొగరు



**రామచంద్రపురం, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరి వాడు కాదని అదరివాడని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్లడ్ డోనర్స్ గౌరవ అధ్యక్షుడు తొగరీ మూర్తి అన్నారు. ఈమేరకు ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం మెయిన్ రోడ్ లో అంబేద్కర్ 133వ జయంతి జయంతి పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో తూర్పుగోదావరి జిల్లా బ్లడ్ డోనర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగరు మూర్తి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తొగరు మూర్తి మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక కులానికో,మతానికో చెందిన వారు కాదని, ఆయన భారతజాతి గర్వించదగిన గొప్ప వ్యక్తి అని, నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావని సమాజం కోసం జీవిస్తే జన హృదయాల్లో నిలిచిపోతావని అంబేద్కర్ మహనీయుడు తెలిపేవారని అన్నారు.64 సబ్జెక్ట్ లలో మాస్టర్ డిగ్రీలు కలిగి,డాక్టరేట్ పొందిన మొదటి భారతీయుడు అని, లండన్ మ్యూజియం నందు కార్ల్ మార్క్స్ విగ్రహంతో పాటు ఏర్పాటు చేసిన ఏకైక భారతీయుని విగ్రహం అంబేద్కర్ గారిది అని, అంబేద్కర్ గారు 11 భాషలు అనర్గళంగా మాట్లాడగలిగిన ప్రపంచ మేధావి అని,ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని తొగరు మూర్తి తెలిపారు.

## అంబేద్కర్ ఆదర్శ ప్రాయుడు ఆశయసాదనకు ప్రతీఒక్కరూ కృషి చేయాలి!

- సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆద్వర్యంలో భారత రాజ్యాంగ పుస్తకావిష్కరణ




**రామచంద్రపురం, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనందరికీ ఆదర్శ ప్రాయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతీఒక్కరూ కృషిచేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు కోరారు. ఈమేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకుని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం అసోసియేషన్ హాలులో జరిగిన సమావేశంలో భారత రాజ్యాంగ పుస్తకాన్ని సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. భారత పార్లమెంటు సెంట్రల్ హాలులో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన శాల నుంచి సేకరించిన అంబేద్కర్ స్వహస్తాలతో వ్రాసిన రాజ్యాంగ ప్రతిని ఇక్కడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని న్యాయవాదులు కొనియాడారు. అంబేద్కర్ చిత్రపటానికి గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ వాడ్రేవు, ఉపాధ్యక్షులు డి.ఎస్.శర్మ, పలివెల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి వీర్రెడ్డి, మహిళా ప్రతినిధి సత్యవేణి, సీనియర్ న్యాయవాదులు ఎమ్.హరినాధరెడ్డి,ఎమ్. సర్వారాయుడు, ఎం వి సుబ్బారావు, కె.వి. కృష్ణ, కె.భరత్ కుమార్, కె. రామచంద్ర రావు, పినిపే రామకృష్ణ, ఐ. గంగాధర్, ఐ.చంద్రరావు, నీలం మధుసూదనరావు, సంపత్ రావు, గాలింకి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌పై దాడి పిరికిపంద చర్చ!


- రామచంద్రపురం వైఎస్సార్ సీపీ మున్సిపల్ కౌన్సిలర్లు
- అక్కడ జగన ఇక్కడ సూర్యప్రకాష్ గెలుపుకు మేము సైతం సిద్ధం



**రామచంద్రపురం, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి తమ ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి పిరికపంద చర్చ అని రామచంద్రపురం మున్సిపాలిటీ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ఈమేరకు ఆదివారం రామచంద్రపురంలో సమావేశమై శుక్రవారం ముఖ్యమంత్రి పై జరిగిన దాడిపై మాట్లాడారు. సమావేశానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రామచంద్రపురం వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్ధి పిల్లి సూర్య ప్రకాష్ ,వైఎస్సార్ సీపీ మున్సిపల్ కౌన్సిలర్లు ,పలువురు వైఎస్సార్ సిపి శ్రేణులు హజరయ్యారు. ఈసందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై జరిగిన దాడి అప్రజాస్వామిక మని అన్నారు. ఈసందర్భంగా బస్సు యాత్రలో జరిగిన దాడిని నిరసిస్తూ రామచంద్రపురం వైయస్సార్సీపి మున్సిపల్ కౌన్సిలర్తో పాటు ఇక్కడకు హాజరైన వారంతా ముక్తకంఠంతో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ని సీఎంగా గెలిపించాలని, రామచంద్రపురం నియోజవర్గంలో పిల్లి సూర్య ప్రకాష్ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. ఇందుకోసం మేము సిద్ధం మేమంతా సిద్ధ సిద్ధం మేమంతా సిద్ధం అని చేతులెత్తి నినాదాలు చేసారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ,కౌన్సిలర్లు పెంటపాటి శ్రీనివాస్,సాయిప్రసాద్, శివాజీ, మండల వైఎస్సార్ సీపీ అద్యక్షులు గాదంశెట్టి శ్రీదర్,పలువురు వైఎస్సార్ సిపి శ్రేణులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శం !




**కాజులూరు, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడని మాతా రాణి అన్నారు. అంబేద్కర్ 133వ జయంతిని పురష్కరించుకుని జి.వేమవరం గ్రామంలో మాత రాణి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆదివారం కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని జి.వేమరం గ్రామంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాత రాణి మాట్లాడుతూ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు వేమవరం గ్రామంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని ఆమె ఈసందర్భంగా గుర్తు చేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత దేశ తొలి న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారని ఆమె గుర్తు చేశారు.స్త్రీ ద్యాస విమోచకుడు అంబేద్కర్ అని కొనియాడారు.స్త్రీలకు ఓటు హక్కు కల్పించిన మహొన్నత వ్యక్తి అన్నారు.చట్ట సభల్లో మహిళలకు సమాన హక్కులు కల్పించాలని కోరారు.ఆయన న్యాయ శాఖ మంత్రిగా హిందు కోడ్ బిల్లు పెడితే, గాంధీ, నెహ్రూలు వ్యతిరేకించడంతో తన మంత్రి పదవిని సైతం తృణ ప్రాయంగా అంబేద్కర్ వదిలేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పందు అశోక్, బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు మాత సుబ్బు భాయ్,ఎడ్ల కుటుంబ రావు, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ప్రతీఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలి !

- డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు




**రామచంద్రపురం, ఏప్రిల్ 14(శ్రీచక్ర) :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈమేరకు అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఆదివారం కాకినాడ జిల్లా కాకినాడ కచేరి పేట నందు అంబేద్కర్ విగ్రహం వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అల ఈ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు అని, అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని, అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందని, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని అన్నారు ఆయన సాధించిన హక్కులను మనం పూర్తిగా ఉపయోగించుకోవాలంటే బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరు కూడా విద్యావంతులుగా ఎదిగిన నాడే హక్కుల వినియోగం సాధ్యమని అన్నారు . డిజి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారని ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవని, నేడు ఏప్రిల్ 14 ఆ మహానుభావుడని జయంతి సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది అన్నారు ఈ కార్యక్రమంలో డిసిఎస్ అలై కిరణ్ కుమార్, క్లబ్ కార్యదర్శి అలై మద్ద వికాష్ , క్లబ్ కోశాధికారి అలా కొత్త మెహర్ శ్రీరాములు, అలై సిహెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భారత రాజ్యాంగ ఆమోదర దినోత్సవం నిర్వహించిన ఏపీ మాల మహానాడు నాయకులు







**పిఠాపురం/యు.కొత్తపల్లి, మార్చి14 (శ్రీచక్ర) :**

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజవర్గం, ఉప్పాడ కొత్తపల్లి మండలం, జొన్నలగరువు గ్రామంలో, ఏపీ మాల మహానాడు మరియు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆదివారం రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏపీ మాల మహానాడు అధ్యక్షులు గుబ్బల రాజు ఆదేశాల మేరకు ఏపీ మాల విద్యార్థి సంఘం కన్వీనర్ దడాల సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఏపీ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా వెంకట్రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించిన దినము కనుక ఈ దేశం మొత్తం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శ్రమను గుర్తించే రోజు అని ఈరోజు అనేక మతాలు, అనేక కులాలు, కలిగిన ఈ భారత దేశంలో ఐక్యమత్యం గా ఉంటూ, భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉందని, ప్రతి ఒక్కరు కూడా రాజ్యాంగాన్ని గౌరవించాలని, రాజ్యాంగం పూర్తిగా అమలు అయ్యే విధంగా కృషి చేయాలని, కోరడం జరిగింది. ఉప్పాడ కొత్తపల్లి ఏపీ మాల మహానాడు నాయకులు ములగపాటు బుచ్చిరాజు మాట్లాడుతూ, నేటి కేంద్ర ప్రభుత్వము భారత రాజ్యాంగాన్ని అమలుపరిచే విధంగా లేదని, రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రవర్తిస్తుందని, ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీలను విభజన చేయడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానానికి వ్యతిరేకంగా ఉండటం జరుగుతుందని అన్నారు. మరొకసారి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన రాజ్యాంగపు హక్కులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు సైనికులై పోరాటం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఎండపల్లి ఎంపీటీసీ బర్రె రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ భారత రాజ్యాంగంలోని పొందుపరిచిన హక్కులను విధులను పాటించాలని అందరూ సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మాల మహానాడు కార్యవర్గ సభ్యులు మంజువరపు కృపానందం, బందిలి సూరిబాబు, బర్రె రాజు, కొంగు లోవరాజు, కాశి బాబు, చంటిబాబు, కడిమి లోవరాజు, కొల్ల చిన్న బాబు, గొడుగు వినోద్, దడాల పాల్ రాజ్, తదితరులు, పాల్గొని నివాళులు అర్పించారు.

## మాగుంటతో యారవ భేటీ



పామూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :

ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డితో పామూరు మండల టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు ఆదివారం అమరావతి గ్రౌండ్ లోని టిడిపి కార్యాలయంలో భేటీ అయ్యారు. కనిగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ ఒంగోలు నుంచి తన గెలుపుకు, కనిగిరి నుంచి డాక్టర్ ఉగ్ర గెలుపుకు సహకరించాలని యారవకు సూచించారు.

## జగన్‌పై దాడి అమానుషం

- వైసీపీ మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి

కోట, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడ సింగ్‌నగర్‌లో 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర చేసే సమయంలో రాయితో దాడిచేయడం అమ్మానాసమని కోట వైసీపీ మండల కన్వీనర్ పలనాటి సంపత్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా రాళ్లదాడులు చేయడం పిరికి పందల చర్య అన్నారు. రాళ్ల దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. సీఎం జగన్‌పై రాళ్లదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడులతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వచ్చే ఎన్నికల్లో లబ్ధిపొందాలనుకోవడం వట్టి భ్రమేనన్నారు. సీఎం వైఎస్ జగన్‌కి వస్తున్న ప్రజాభిమానాన్ని చూసి ఓర్వలేక కుట్రపూరితంగా దాడిచేశారని అన్నారు. విజయవాడలో సీఎంకు అపూర్వ స్వాగతం పలకడాన్ని టీడీపీ శ్రేణులకు జీర్ణించుకోలేకపోయాయన్నారు.

## జనాధారణ చూసి ఊర్వలేకనే దాడులు

- గూడూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి



కోట, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :

సీఎం వైఎస్ జగన్‌కి ప్రజా క్షేత్రంలో వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకనే కూటమి దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారని గూడూరు నియోజకవర్గ యువజన అధ్యక్షులు చిల్లకూరు. సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు,కూటమి ప్రోత్బలంతోనే సీఎం జగన్మోహన్ రెడ్డి పై రాళ్లతో దాడి చేశారన్నారు. ఇది పిరికిపందల చర్య అని ఎద్దేవా చేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాభిమానాన్ని ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడుతుండడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదన్నారు.

## కోటలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



కోట, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :

కోట మండలంలోని కార్ స్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళాలు అర్పించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన ఆయన తన జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారు. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం అని అన్నారు. దళిత వర్గానికి చెందిన ఆయన తన జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పనబాక. కోటేశ్వరరావు,మీజూరు. మల్లికార్జునరావు,మీజూరు. మాధవ్,దాసరి.సుందరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు







పిఠాపురం/యు.కొత్తపల్లి, మార్చి 14 (శ్రీచక్ర) :

కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, యు. కొత్తపల్లి మండలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు గుబ్బల రాజు ఆదివారం వివిధ గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది. కొత్తపల్లి మండలం రమణకపేటలో పాల్గొని, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్యమని, ఈ భారతదేశం వివిధ మతాల, వివిధ జాతుల, వివిధ సంస్కృతుల, సమూహమని, ఈ దేశం పరిరక్షించుకోవాలంటే భారత రాజ్యాంగాన్ని, సమరక్షించుకోవాలని, ప్రతి ఒక్కరూ కూడా విద్యావంతులై ఉండి, మెలకువగా ఉండి, జాతి ప్రయోజనాల కోసం ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారానే, స్త్రీకి సమానత్వ హక్కు, సామాజిక హక్కు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన భారతదేశ సమగ్రతను, కాపాడటానికి ప్రతి పౌరుడు కంకణం కట్టుకోవాలని అన్నారు. ఈ దేశానికి ఏది మంచిదో, ఏది చెడ్డదో తెలిసు కాబట్టే భారత రాజ్యాంగం పొందుపరిచి, భారతీయులందరూ ఒక తాటి మీద నడిపించడానికి ఆయన చేసిన ప్రయత్నం చాలా ఉన్నతమైనదని, ప్రతి మనిషికి ఓటు హక్కు, విద్య హక్కు, వాక్కు స్వతంత్రపు హక్కును, కలిగేలా చేసాడని, ఆయన చేసిన మంచి పనులు ప్రతి ఒక్కరు గ్రహించి, బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులు అనే రథాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బందిలి సూరిబాబు, బర్రె రాజు, దడాల సత్తిబాబు, దడాల చిన్న రాజబాబు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారంలో ప్రజలతో మమేకమౌతున్న ఉమ్మడి అభ్యర్థి సుభాష్






- కె.గంగవరం మండలంలో ఉమ్మడి పార్టీల శ్రేణులతో ఎన్నికల ప్రచారంలో బిజిబిజీగా సుభాష్
- కూళ్ళ గ్రామంలో అభ్యర్థి సుభాష్‌కు హారతులిచ్చి ఘన స్వాగతం పలికిన మహిళలు

కె.గంగవరం, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :

టీడీపీ జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ఎన్నికల ప్రచారంలో ప్రజలతో మమేకమై తనదైన శైలిలో నియోజకవర్గంలో ఆయాపార్టీల శ్రేణులతో ముందుకు దూసుకుపోతున్నారు. ఈమేరకు ఆదివారం రామచంద్రపురం నియోజకవర్గం కె. గంగవరం మండలం కుళ్ళ గ్రామంలో ప్రచారంలో భాగంగా ఉమ్మడి పార్టీల అసెంబ్లీ అభ్యర్థి వాసంశెట్టి శుభాష్ ఆపార్టీల శ్రేణులతో ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిసి వారితో మాట్లాడి అనంతరం తనకు రానున్న ఎన్నికల్లో మద్దత్తు పలికి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ప్రచారానికి వచ్చిన సుభాష్ కు గ్రామంలో ప్రజలు బారీగా తరలివచ్చారు. దీంతో పలుచోట్ల ఆయనకు పూలమాలలు వేసి మహిళలు హారతులిచ్చి నుదుట కుంకుమ దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. అలాగే కె.గంగవరం మండలానికి చెందిన నీలగిరి పేట ,తమ్మయ్యపాలెం ,నరజాడ తదితర ప్రాంతాల్లో సుభాష్ ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయాచోట్ల ఇంటింటికి తిరిగి ఓటర్లను కలంసుకుని సైకిల్ గుర్తుకి ఓటేసి తనను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, చిట్టూరీ రవీంద్ర, పప్పుల మసేను వెంకన్న(రేవుశ్రీను), రాజా,మేడిశెట్టి శేషారావు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ ,జనసేన, టీడీపీ, బిజెపి, పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు బారీగా తరలివచ్చి ప్రచారంలో సుభాష్ వెంట పాల్గొన్నారు.

# పెళ్లికి నో అంటున్న యువత..

మనిషి జీవితంలో పెళ్లికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఎందుకంటే తాడు లేని బొంగరానికి విలువ లేదు. అలానే దారం లేని గాలిపటం ఎటుపోతుందో ఎవరికీ తెలీదు. మనిషి జీవితం కూడా అంతే. అందుకే మన పూర్వీకులు పెళ్ళి అనే దారంతో బంధం వేశారు. ఈ బంధం ఒక భాధ్యతని స్వీకరించేలా చేస్తుంది. ఆ భాధ్యత మనిషిని సన్మార్గంలో నడిపిస్తుంది. ఈ సృష్టి మనుగడకు కారణభూతంగా నిలుస్తుంది. అందుకే పెళ్ళికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. కానీ.. ప్రస్తుతం యువత మాత్రం పెళ్లికి దూరంగా పరుగులు తీస్తున్నారు. జంటగా మారం ఒంటరిగా ఉంటాం అంటున్నారు. ఇది ఏ ఒక్క ప్రాంతమో, లేక దేశం పరిస్థితికాదు. యావత్ ప్రపంచంలో యువత తీరు ఇలానే ఉంది. ఇలా పెళ్ళికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారు అని యువతను అడిగితే రకరకాల కారణాలు చెప్తున్నారు. ఆ కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కొందరు యువత కెరీర్ కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. కనుక వైవాహిక జీవితానికి సమయం కేటాయించలేము అందుకే పెళ్లి చేసుకోవాలి అనే ఇంటరెస్ట్ లేదు అని చెప్తున్నారు. వివాహ బంధంలో ఇమడలేక విడాకులు తీసుకున్న జంటలను చూసి మరికొందరు పెళ్లి అంటేనే భయపడుతున్నారు. అందుకే ఒంటరిగా ఉంటున్నారు. అలానే పెళ్ళైతే స్వేచ్ఛ స్వాతంత్రం పోతుందని.. బాధ్యతులు తీసుకోవడం ఇష్టం లేదని.. జీవితంలో కాంప్రమైజ్ అవ్వాల్సి వస్తుందని.. మనశాంతి కరువవుతుందని ఇలా అనేక కారణాలు చూపి యువత పెళ్లి చేసుకోవడం లేదు. కానీ జీవితంలో కేరీర్ ఎంత ముఖ్యమో పెళ్లి, పిల్లలు అనే బాధ్యత కూడా అంతే ముఖ్యం. ఎవరో ఒకరి వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు వచ్చాయని అందరి జీవితాలల్లో అలానే ఉంటాయి అనుకుంటే పొరపాటు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛ, స్వాతంత్రం అనుకుంటే ఈ సృష్టి ఇంతటితో ఆగిపోవాల్సిందే. తల్లిదండ్రులకి పిల్లలకి మధ్యన ఉండే అనుబంధం నిస్వార్ధమైనది అయితే దంపతుల మధ్యన ఉండే అనురాగం కూడా నిస్వార్ధమైనదే. ఇది అర్ధమైతే జీవితం అర్ధవంతం అవుతుంది.



# ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్

**గూడూరు రూరల్, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని జనసేనపార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, అలాగే చిల్లకూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అంబేద్కరని, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కరన్నారు. అంబేద్కర్ గారికి నిజమైన నివాళి ఆయన ఆలోచనలను ఆచరించడమేనన్నారు. కులం,మతం,ప్రాంతం, భాషతో సంబంధము లేకుండా ప్రతి ఒక్కరూ రాజ్యంగ ఫలాలు అందుతున్నాయి అంటే అది ఆయన చలవేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చంద్రనీల్, మోహన్,సాయి,తిరుపాలు, సురేష్, గిరి,యశ్వంత్, పెంచలయ్య, దావుద్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్‌కు నిజమైన నివాళి

- గూడూరు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం
- జేవివి అధ్యక్షులు రాజేంద్ర కుమార్



**గూడూరు, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**




బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మనోజ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్,సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మున్సిపాలిటీ బిల్డింగ్స్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు రవి కుమార్,గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై మనోజ్ కుమార్,జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు వేగూరు రాజేంద్ర లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గూడూరు ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు,పండ్లు,అదే విధంగా అన్నదానం,పలు సేవాకార్యక్రమాలు చేశారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్ కు ఘన నివాళులు అన్నారు. భారత జాతికి దిక్సూచికగా నిలిచి, కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత, పాలనా దక్షుడు, అపర మేధావి, ఆర్థిక నిపుణుడు, అణగారిన జాతులకు వెలుగు తెచ్చిన వేగుచుక్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి బడుగు బలహీన వర్గాలు, దళితులకు ఎంతోమందికి రాజకీయ ప్రాధాన్యం కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు గోపి,మస్తాన్,సాయి, గోను మల్లీ, వెంకీ, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## దగ్గు సమస్య ఎక్కువగా వేధిస్తోందా..

మనలో చాలామందిని వేధించే ఆరోగ్య సమస్యలలో దగ్గు సమస్య కూడా ఒకటి. ఈ సమస్య చిన్న సమస్యలా అనిపించినా దగ్గు సమస్య ఇబ్బంది పెట్టే అవకాశం అయితే ఉంటుంది.టాబ్లెట్లు వాడినా దగ్గు తగ్గకపోతే మాత్రం వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవాలి. నీళ్ళలో తులసి ఆకులు వేసి మరిగించి చల్లారిన నీటిని తాగడం ద్వారా పొడి దగ్గు సమస్యకు సులువుగా చెక్ పెట్టవచ్చు. పాలలో మిరియాల పొడి వేసి తాగడం ద్వారా కూడా ఈ సమస్య దూరమవుతుందని చెప్పవచ్చు.తులసి ఆకులను నేరుగా తీసుకున్నా దగ్గు సమస్య దూరమయ్యే అవకాశం అయితే ఉంటుంది. తమలపాకులు నమలడం ద్వారా కూడా పొడి దగ్గు సమస్య దూరం అవుతుంది. కరక్కాయ పొడి తీసుకోవడం ద్వారా ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు. అల్లం టీ తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చేకూరే అవకాశం అయితే ఉంటుంది. నిమ్మరసం, తేనె, పసుపు కలిపిన మిశ్రమం తీసుకోవడం ద్వారా కూడా ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పవచ్చు. సొంఠి పొడిలో తేనె కలిపి తీసుకుంటే దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుందనే సంగతి తెలిసిందే. దగ్గు సమస్య వేధిస్తే రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడాల్సి ఉంది.

## సంక్షేమ పథకాలలో సారధి జగన్మోహన్‌రెడ్డి పట్ల పెరుగుతున్న ఆదరణ





**గూడూరు రూరల్, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

నవరత్నాలు సంక్షేమ పథకాల రథసారథి. వైయస్ జగన్మోహన్ రెడ్డి కి రోజురోజుకు ప్రజలలో ఆదరణ పెరుగుతుంది .ఎన్నికలలో ప్రచారంలో భాగంగా శుక్రవారం రాబోయే ఎన్నికల్లో మీ ఇంటి బిడ్డ జగన్మోహన్ రెడ్డి,ని గెలిపించాలని. ఎమ్మెల్యేగా మేరీగా మురళి. కుమారులు రేవంత్ చక్రవర్తి,హేమంత్ కళ్యాణ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

**గూడూరు పట్టణంలోని 8వ వార్డ్..**

అశోక్ నగర్ ఆదివారం సాయంత్రం ప్రచార నిర్వహించారు గడపగడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి వారికి స్వాగతం పలికారు. రేవంత్ చక్రవర్తి, మాట్లాడుతూ మా నాన్న మేరీగ మురళిని జగన్మోహన్ రెడ్డి ఎంపిక చేశారని ప్రజలందరూ మీ ఇంటి బిడ్డగా జగన్మోహన్ రెడ్డిని మేరీగా మురళిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాయకులు వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిడిశ్రీనివాసులు తిరుపతి జిల్లా, బీసీ సెల్ కన్వీనర్ బట్ట గోపి యాదవ్. మాజీ కౌన్సిలర్ భాను ప్రకాష్, శ్రీనాథ్,, గుంపాలా మురళి కృష్ణ,, గోకుల్ కృష్ణ,, మైనార్టీ నాయకులు ఎస్కే రఫీ అల్తాఫ్ షబ్బీర్ భాష ఒకటో వార్డు కన్వీనర్ బొడ్డు జయరామయ్య. సోషల్ మీడియా కన్వీనర్ దుగ్గన వినోద్ కుమార్ యాదవ్ డీజే మార్క్,,చింతల శ్రీనివాసులు,, శివ చైతన్య,,.మురళి ,అశోక్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రూప కర్త డాక్టర్ అంబేడ్కర్

- వైసీపీ సీనియర్ నాయకులు చేవూరు విజయ మోహన్‌రెడ్డి




**గూడూరు రూరల్, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు మొదటి హరిజన వాడ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానికులతో కలసి ఆయన విగ్రహానికి పులా మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులకు కేక్ కట్ చేసి పంచి పెట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించ దగ్గ మేధావి డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని , ఆయన ఆశయలను కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముప్పాల చంద్ర మోహన్ రెడ్డి, అమవరపు పోలయ్య, కోలా ఉదయ్, కుక్కల వెంకయ్య, మోరా వెంకటేష్, నివాస్, ధన, అంకయ్య, శంకరయ్య, దాసరి అజయ్, సుబ్బయ్య, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అన్నపై దాడి బాధాకరం

- దాడిని ఖండించిన వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్



**గూడూరు రూరల్, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**



పట్టణంలోని సనత్ నగర్ నందు జరిగిన పత్రికా సమావేశంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి మీద ప్రజలకున్న ఆదరణ ను చూసి ఓర్వలేని కిరాతకులు నిన్నటి దినం బెజవాడ లో బస్సు యాత్ర లో వున్న జగన్ మోహన్ రెడ్డి మీద కావాలనే ఉద్దేశపూర్వకంగా భౌతిక దాడులు చేశారు అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం నుండి బయట పడ్డారు ఈ విధమైన గూండా రాజకీయం భౌతిక దాడులు మంచి పద్ధతి కాదని అన్నారు ప్రజల్లో అభిమానాన్ని సంపాదించాలి హూన్దా రాజకీయాలు చేయాలి అంతే కానీ ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలు క్షమించారు పైన దేవుడు చూస్తున్నాడు జాగ్రత్త అన్నింటికీ సమాధానం చెప్పే రోజు ఒకటుందని గుర్తుపెట్టుకొని మంచిగా రాజకీయాలు చేయాలి అని లేని పక్షంలో రాష్ట్రం మొత్తం జగనన్న అభిమానుల వున్నాం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్,బాబు,జహీర్, అల్తాఫ్,రఫీ,మస్తాన్, అర్షద్,జలీల్, ఇమ్రాన్, సమద్,పండు తదితరులు పాల్గొన్నారు.

# కోటలో పోటా పోటీగా టీడీపీ, వైసీపీ ప్రచారాలు

**కోట, ఏప్రిల్ 14 (శ్రీచక్ర) :**

ఎన్నికలు దగ్గరకు వస్తున్న కొద్దీ ఎవరకివారు నువ్వా నేనా అంటూ పోటాపోటీగా ప్రచారాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.గూడూరు టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ గత ఎన్నో రోజులు నుండి ప్రచారాలు కొనసాగించడం అందరికీ తెలిసిందే.అయితే పాశం.కుమార్ సతీమణి సంధ్యారాణి కూడా అలుపెరగకుండా నిరంతరం రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రజల్లో మమేకమవుతూ గూడూరు నియోజకవర్గ టిడిపి తరఫున పోటీలో ఉన్న తమ భర్త సునీల్ కుమార్ ను గెలిపించాలని ప్రజలను ప్రాధేయ పడుతున్నారు.మరో ప్రక్క పాశం.సునీల్ కుమార్ తనయుడు చిన్నపిల్లవాడు అయినప్పటికీ ప్రజల్లో తిరుగుతూ తమ నాన్నకు ఈసారి జరగబోయే ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలంటూ మనసు ఇప్పి అందరినీ కోరుతున్నారు. అయితే గూడూరు టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ ప్రచార కార్యక్రమంలో పలు ప్రాంతాలు,పలుచోట్ల కే అంకితం కాకుండా ప్రతి గ్రామంలో ఎండను లెక్కచేయకుండా డోర్ టు డోర్ తమదే గెలుపంటూ ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాడు.మరొక విషయం ఏమిటంటే పాశం. సునీల్ కుమార్ ఎలాంటి తారతమ్యం లేకుండా,అందరితో కలిసి మెలిసి,చిరు నవ్వుతో పలకరిస్తూ మండలంలోని ప్రజల్లో ఐక్యంగా కలిసిపోతున్నారని జరగబోయే ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గంలో పాశం.సునీల్ కుమారే గెలిచేటట్లు ఉన్నారని మండలంలోని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇదిలా ఉంటే గూడూరు నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థిగా పోటీలో నిలబడిన మేరిగ.మురళీధర్ ప్రచార కార్యక్రమంలో వెనకబడి ఉన్నారని మండల ప్రజలు చెప్తున్నారు.అయితే మేరిగ.మురళి అక్కడక్కడ ఉండే పలువురు ముఖ్య వైసీపీ నాయకులతో కాసేపు ముచ్చటించి వెళ్ళిపోతున్నారని ప్రజల్లో వినికిడి వస్తుంది. అంతేకాకుండా మేరీగ. మురళి ప్రచార కార్యక్రమాల్లో,గ్రామాల్లో డోర్ టు డోర్ తిరగకుండా మౌనం వహిస్తే రానున్న ఎన్నికల్లో గెలిచేది కష్టమని మండల ప్రజలు ఎక్కడపడితే అక్కడ చర్చించుకుంటున్నారు. అయితే గూడూరు పట్టణంలో ఎప్పుడు ప్రజలకు కానరాని మేరీగ.మురళీధర్ తనయుడు పట్టుదలతో ఒక్కసారిగా ప్రజల్లో చేరి ప్రచార కార్యక్రమంలో ఎండను లెక్కచేయకుండా అందరినీ ఆకట్టుకునే విధంగా వాక్చర్యంతో ముందుకు దూసుకెళు న్నాడు.ఒక్క విషయం చెప్పాలంటే మేరిగ.మురళి తనయుడు ఎన్నికల్లో గెలుపుకి ప్రధానమైన ఆధారమని చెప్పవచ్చు.గూడూరు పట్టణంలో మేరీగా.మురళి తనయుడు మీడియా ముందు మాట్లాడుతుంటే ప్రజలందరూ ఎంత సూక్ష్మంగా మాట్లాడుతున్నాడోనని ఒక్కసారిగా అవాక్కైపోతున్నారు. అదేవిధంగా మేరీగా మురళీధర్ కూడా ఎన్నికలు జరిగే లోపల డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొనగలిగితే గూడూరు నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే మేరీగ.మురళీధర్ గెలుపు ఖాయమని ప్రజలు అంటున్నారు. ఏదేమైనప్పటికీ గూడూరు నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు అనేది వారు చేసే కృషిని బట్టి,దానికి తోడు (విధిరాత)కాల నిర్ణయాన్ని బట్టి ఉంటుంది.



